డిజిటల్ పత్రిక

# వాస్తవం

డెయిలీ. కామ్

ఉన్నది ఉన్నట్లుగా

గురువారం 13.08.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)

## స్వేచ్ఛ లేని మీడియా.. బలహీన ప్రజాస్వామ్యం



ముఖ్యమో, ప్రజలకు వాస్తవ సమా చారాన్ని అందించే స్వతంత్ర మీడియా కూడా అంతే ముఖ్యం. ఓటరు తన నిర్ణయాన్ని తీసుకోవాలంటే ప్రభుత్వ విధానాలు, ప్రజా సమస్యలు, అవినీతి, అధికార దుర్వినియోగం, ఆర్థిక అసమా నతలు, సామాజిక పరిణామాలపై నమ్మద గిన సమాచారం అవసరం.

10

# నీళ్ల లెక్కలు తేల్చండి

- ఎక్కడ చూసినా కాళేశ్వరం నీళ్లేనంటూ ఇన్నాళ్లూ విపక్షాల అవాస్తవ ప్రచారం
- అసలు ఎత్తిన నీళ్లెన్ని, వదిలిన నీళ్లెన్ని..?
- ఖర్చయిన కరెంటు ఎంత? లెక్కలు తీయండి
- విపక్షం ప్రచారాలను వాస్తవాలతో తిప్పికొట్టండి
- కాళేశ్వరం లేకుండానే ఎల్లంపల్లి నిండుతోంది
- కాళేశ్వరంతో వరి రికార్డు ఉత్పత్తికి సంబంధం లేదు
- దేవాదుల నుంచి ఎన్నడూ లేనంతగా తొమ్మిది పంపులతో నీటిని ఎత్తిపోస్తున్నాం
- గోదావరి నీళ్లు గరిష్ఠంగా వినియోగించండి
- ఎల్లంపల్లి, దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల నుంచి వీలైనంత నీటిని ఎత్తిపోయాలి

గోదావరి జలాలను గరిష్ఠ స్థాయిలో వినియోగించుకునేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఎల్లంపల్లితోపాటు దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల నుంచి సాధ్యమైనంత మేర నీటిని ఎత్తిపోయాలని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టు లేకున్నా ఎల్లంపల్లి ప్రాజెక్టు నిండుతోందని చెప్పారు. ఇన్నాళ్లూ ఎక్కడ నీళ్లు కనిపించినా కాళేశ్వరం నీళ్లేనని విపక్ష నేతలు ప్రచారం చేసుకున్నారని.. దీనిపై అసలు వాస్తవాలను ప్రజల ముందు పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఆ బ్యారేజీల నుంచి ఎత్తిపోసిన నీళ్లెన్ని, కిందకు వదిలేసిన నీళ్లెన్ని, వాడుకున్న నీళ్లెన్ని అనే వివరాలపై సమగ్రమైన లెక్కలు తీయాలని చెప్పారు. బుధవారం మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి సీఎం రేవంత్ ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు.



10లో..

2019లో కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణంపూర్తయింది. 2023 అక్టోబరులో మేడిగడ్డ కుంగింది, అన్నారం, సుందిళ్లలో సీపేజీలు బయట పడ్డాయి. 2019 నుంచి 2023 దాకా కాళేశ్వరం బ్యారేజీల నుంచి ఎన్ని నీళ్లను ఎత్తిపోశారు? మళ్లీ కిందికి వదిలేసిన నీళ్లెన్ని? ఎన్ని టీఎంసీలను వినియోగించారు? ఎత్తిన నీటి కోసం ఎంత విద్యుత్ ఖర్చయిందనే సమగ్రమైన లెక్కలు తీసి ప్రజల ముందుంచాలి" అని అధికారులను ఆదేశించారు. దీనిపై స్పందించిన అధికారులు.. ఐదేళ్లలో 161.36 టీఎంసీలను ఎత్తిపోశారని, కానీ వరద రావడంతో ఎత్తిపోసిన నీటిలో 60 టీఎంసీలకుపైగా మళ్లీ నదిలోకే వదిలేశారని వివరించారు. అయితే ఈ వివరాలపై సమగ్రమైన లెక్కలు తీయాలని అధికారులను సీఎం రేవంత్ ఆదేశించారు. మేడిగడ్డ నుంచి ఎత్తిపోయకుండా నీళ్లన్నీ వదిలేస్తున్నారని విపక్షం తప్పుడు ప్రచారం చేస్తోందని.. కాళేశ్వరం లేకుండానే ఎల్లంపల్లికి 43 టీఎంసీల వరద వచ్చిందని గుర్తుచేశారు. అందులో మిడ్‌మానేరుకు 17 టీఎంసీలను ఎత్తిపోశామని.. మరో 20 టీఎంసీలకుపైగా నదిలోకి వదిలేయాల్సి వచ్చిందని వివరించారు. ఈ వాస్తవాలను ప్రజలకు వివరించాలని ఆదేశించారు.

## విదేశీ విరాళాల బిల్లుపై వెనక్కి తగ్గిన కేంద్రం

**జేపీసీ పరిశీలనకు వివాదాస్పద బిల్లు..**

**తీవ్ర అభ్యంతరాలతో నిర్ణయం**

**విపక్ష సభ్యుల నినాదాల మధ్య లోక్‌సభలో తీర్మానం పెట్టిన సర్కారు**

**లోక్‌సభ నుంచి 21 మంది, రాజ్యసభ నుంచి 10 మందితో జేపీసీ**

**న్యూఢిల్లీ, ఆగస్టు 12 :** వివాదాస్పద విదేశీ విరాళాల నియంత్రణ చట్టం (ఎఫ్‌సీఆర్ఏ) సవరణ బిల్లుపై కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గింది. ప్రతిపక్షాల తీవ్ర వ్యతిరేకత నేపథ్యంలో ఈ బిల్లును సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) పరిశీలనకు నివేదిస్తున్నట్లు ప్రకటించింది. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ముగిసేందుకు ఒకరోజు ముందు బుధవారం మధ్యాహ్నం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రతిపక్షాల నినాదాల హోరు మధ్యే ఈ బిల్లును జేపీసీకి నివేదిస్తూ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానందరాయ్ లోక్‌సభలో తీర్మానం ప్రవేశపెట్టారు. ఎజెండా ప్రకారం ఈ తీర్మానాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రవేశపెట్టాల్సి ఉంది. దాంతో ఆయన సభకు హాజరుకావాలన్న ప్రతిపక్ష సభ్యుల నినాదాలు హోరెత్తాయి. ఈ గందరగోళం మధ్యే తీర్మానాన్ని మూజువాణి ఓటుతో లోక్‌సభ ఆమోదించింది. లోక్‌సభ నుంచి స్పీకర్ నామినేట్ చేసిన 21 మంది సభ్యులు, రాజ్యసభ నుంచి చైర్మన్ నామినేట్ చేసిన 10 మంది సభ్యులు జేపీసీలో ఉంటారని నిత్యానంద రాయ్ తెలిపారు. బిల్లును జేపీసీ సమగ్రంగా పరిశీలించి శీతాకాల సమావేశాల తొలివారంలో పార్లమెంటుకు సమర్పిస్తుందని చెప్పారు. రాజ్యసభ కూడా ఈ తీర్మానాన్ని ఆమోదించింది. పౌర సమాజాన్ని, మైనారిటీ సంస్థలను లక్ష్యంగా పెట్టుకుని రూపొందించిన ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ డిమాండ్ చేశారు. బిల్లులో ఎక్కడా మైనారిటీ సంస్థల ప్రస్తావన లేదని, ఏవైనా అభ్యంతరాలుంటే కమిటీ



సమావేశంలో ప్రస్తావించవచ్చని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు అన్నారు. విదేశాల నుంచి పొందిన నిధులు సక్రమ ప్రయోజనాలకు ఉపయోగించేలా చూడడమే ఈ బిల్లు ఉద్దేశమని తెలిపారు. జేపీసీకి నివేదించడం ద్వారా ఈ బిల్లుపై నెలకొన్న వివాదానికి కేంద్రం తాత్కాలిక విరామం ప్రకటిం చిం దని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

## టాటా సన్స్ చైర్మన్ పదవికి చంద్రశేఖరన్ రాజీనామా

**ఢిల్లీ:** టాటా కంపెనీ వార్షిక జనరల్ సమావేశం ఆగస్టు 18న నిర్వహించనున్నారు. అంతకంటే ముందే టాటా సన్స్ చైర్మన్ పదవికి ఎన్ చంద్రశేఖరన్ రాజీనామా చేశారు. దీంతో కంపెనీ వర్గాల్లో ఈ విషయం చర్చకు దారితీసింది. టాటా గ్రూప్‌లో వృత్తి జీవితం 40 ఏండ్లు పూర్తయ్యింది. ప్రతిష్ఠాత్మక సంస్థలో పనిచేయడం చాలా సంతృప్తినిచ్చింది. టాటా సన్స్‌కు దశాబ్ద కాలంగా నాయకత్వం వహించడం నాకు దక్కిన గొప్ప గౌరవం అని చంద్రశేఖరన్ ఓ ప్రకటనలో తెలిపారు. చంద్రశేఖరన్ చైర్మన్ పదవి 2027, ఫిబ్రవరిలో ముగుస్తుంది. తర్వాత పునర్నియామకం జరుగుతుంది. కానీ టాటా ట్రస్ట్ చైర్మన్ నోయల్ టాటా, షేర్ హోల్డర్స్‌తో ఉన్న విభేదాల కారణంగా పదవికి రాజీనామా చేశారు. టాటా సన్స్ 30కి పైగా కంపెనీలను నిర్వర్తిస్తుంది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌తో పాటు టాటా మోటార్స్ అండ్ ఎయిర్ ఇండియా, టాటా ట్రస్ట్స్, ది గ్రూప్స్ చారిటబుల్ ఆర్మ్ తదితర కంపెనీల బాధ్యతలను చూసు కుంటుంది. టాటా సన్స్, టాటా ట్రస్ట్‌ల మధ్య విభేదాల కారణంగా 2016లో సైరస్ మిస్త్రీని చైర్మన్ పదవి నుంచి తొలగించారు. 2017లో టాటా సన్స్ చైర్మన్‌గా చం



ద్రశేఖరన్ నియమితులయ్యారు. ఆయన టాటాలో 1987లో జాయిన్ అయ్యారు. 2009లో సీఈ వోగా పని చేశారు. ఆయన చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత టెక్నాలజీ, ఏవియేషన్ రంగాల వైపు కంపెనీని సక్సెస్‌గా నడిపించారు.

## డీలిమిటేషన్ వద్దు

**తమిళనాడు అసెంబ్లీ తీర్మానం**



**చెన్నై :** కేంద్రం తీసుకురావాలని చూస్తున్న డీలిమిటేషన్ బిల్లుపై తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసు కుంది. ఆ రాష్ట్ర అసెంబ్లీలో డీలిమిటేషన్ బిల్లుకు వ్య తిరేకంగా సీఎం విజయ్ ప్రభుత్వం తీర్మానం చేసింది. మహిళా రిజర్వేషన్ బిల్లును వెంటనే తీసుకురావా లని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. లోక్‌సభ సీట్లను 543కు మించి ఒక్క సీటు కూడా పెంచొద్దని.. అక్కడికే శాశ్వతంగా పరిమితం చేయాలని ఉన్న తీర్మానాన్ని సభ ఆమోదించింది. సీఎం విజయ్ మాట్లాడుతూ.. డీలిమిటేషన్ బిల్లు వల్ల తమిళనాడుతో పాటు దక్షిణాది రాష్ట్రాలు ప్రాతినిధ్యం కోల్పోతాయని చెప్పా రు. 1971 జనాభా లెక్కల ప్రకారం ఏర్పడ్డ 543 లోక్‌సభ స్థానాలను అక్కడికే శాశ్వతంగా పరిమితం చేయాలని డిమాండ్ చేశారు.

## త్వరలో జంతర్ మంతర్ సీజన్-2

**అభిజీత్ దీప్కే వెల్లడి**



**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** జంతర్ మంతర్ సీజన్ 2 అతి త్వరలోనే ప్రారంభం కానుందని కాక్రోచ్ జనతా పార్టీ వ్యవ స్థాపకుడు అభిజీత్ దీప్కే వెల్లడించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇటీవల జార్ఖండ్‌లో విద్యార్థులు జరిపిన ఆందోళనకు తన మద్దతు ప్రకటించారు. విద్యా ర్థులు హక్కుల కోసమే తప్ప, ఓటు బ్యాంక్ కోసం పోరాటం చేయడం లేదని ఆయన పేర్కొన్నారు. జూలై 20న ఢిల్లీలో ప్రవర్తించిన విధంగానే రాంచీలో కూడా పోలీసులు విద్యార్థుల పట్ల అమానుషం గా వ్యవహరించారని దీప్కే ఆరోపించారు. సీజేపీ అధికార ప్రతినిధి అశుతోష్ రాంకా మాట్లాడు తూ గ్రామీణ ప్రాం తాల్లోని ప్రభుత్వ పాఠశాలలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. ఇకనైనా ప్రభుత్వం వీటిపై తప్పక దృష్టి సారించాలని అసుతోష్ అన్నారు.

## ఎల్బీనగర్ పీఎస్‌లో కానిస్టేబుల్ ఆత్మహత్య

**హైదరాబాద్, ఆగస్టు 12:** నగరంలోని ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్ సాయి బలవన్మరణానికి పాల్పడ్డాడు. పీఎస్‌లోని రెస్ట్ రూమ్‌లో గత రాత్రి అతడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయాన్ని గుర్తించిన సహచర పోలీసులు వెంటనే అతడిని సమీపంలోని కామినేని ఆసుపత్రికి తరలించారు. అప్పటికే అతడు మరణించినట్లు వైద్యులు వెల్లడించారు. సాయి మృతిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనంతరం అతడి మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. మరో వైపు కానిస్టేబుల్ బలవన్మరణంపై ఉన్నతాధికారులకు పోలీస్ స్టేషన్ సిబ్బంది సమాచారం అందించారు. ఉన్నతాధికారులు పీఎస్‌కు చేరుకుని.. సాయి ఆత్మహత్యపై ఆరా తీశారు. మంగళవారం కూడా అతడు విధులు నిర్వహించారని సిబ్బంది వెల్లడిం చారు. కర్మన్‌ఘాట్‌లో స్నేహితులతో కలిసి గదిలో సాయి నివాసం ఉంటు న్నాడని చెప్పారు. సాయి మృతిపై అతడి కుటుంబ సభ్యులకు పోలీసులు సమాచారం అందించారు. వారు పీఎస్‌కు చేరుకుని కన్నీరు మున్నీరు అవుతున్నారు. కానిస్టేబుల్ ఆత్మహత్యకు గల కారణాలపై పోలీసుల దర్యాప్తు చేస్తున్నారు. దీనిపై ఎల్బీనగర్




పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. 2024 బ్యాచ్‌లో సాయి కుమార్ (13128) కానిస్టేబుల్‌గా నియమితులయ్యారు. ప్రస్తుతం ఈ కాప్స్ డ్యూటీ కోసం ఏసీపీ కార్యాలయానికి అతడిని అటాచ్‌మెంట్ చేశారు.

## పత్రికా స్వేచ్ఛ భవితవ్యాన్ని తేల్చనున్న సుప్రీంకోర్టు

**అక్టోబర్ 6 నుంచి ఏడుగురు సభ్యుల ధర్మాసనం విచారణ**

**న్యూఢిల్లీ:** చట్ట సభ్యుల విశేషాధికారాల పరిధి, పత్రికా స్వేచ్ఛ, వాక్ స్వాతంత్ర్య హక్కు, భావ ప్రకటనా స్వేచ్ఛ దాని ప్రభావానికి సంబం ధించిన కీలక అంశంపై విచారణను ఏడుగు రు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఆక్టోబర్ ఆరవ తేదీ నుంచి ప్రారంభించనున్నదని సుప్రీం కోర్టు బుధవారం తెలిపింది. 2003లో తమిళనాడు అసెంబ్లీ స్పీకర్ కే కలిముత్తు జర్నలిస్ట్ ఎన్ రవితో పాటు ఆరుగురు జర్నలి స్టుల అరెస్ట్‌కు ఆదేశాలు జారీ చేసింది. దీనిపై కోర్టును ఆశ్రయించగా, పరస్పర విరుద్ధమైన తీర్పుల దృష్ట్యా ఈ వ్యవహారాన్ని ఏడుగురు సభ్యుల ధర్మాసనానికి సిఫార్సు చేసింది. ప్రాథ మిక హక్కులే ప్రాధాన్యత సంతరించు కోవా లని ఒక తీర్పు పేర్కొనగా, పార్లమెంటరీ విశేషాధికారాల కంటే ప్రాథ మిక హక్కులు తక్కువ స్థాయి వని 1965 నాటి తీర్పు పేర్కొంది.





## జ్ఞానం, ఏకాగ్రత , నైతికతలతోనే

# యువతకు ఉన్నత శిఖరాలు

**ఆచార్య చివుకుల ఉష**

**వాస్తవం : శేర్లింగంపల్లి :** యువత జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే జ్ఞానము, ఏకాగ్రత, నైతికతల ద్వారానే సాధ్యమవుతుంది అని ఆచార్య చివుకుల ఉష అన్నారు. బుధవారం ఉదయం అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని, బిహెచ్ ఈ ఎల్‌లో గల శేరిలింగంపల్లి జూనియర్ కళాశాల నందు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యువజన దినోత్సవ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ జి.రవిందర్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ఆచార్య చివుకుల ఉష (హెల్త్ ఫిజియాలజీ విభాగం, కేంద్రీయ విశ్వ విద్యాలయం) విచ్చేసి విద్యార్థిని , విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ " ఐక్యరాజ్యసమితి సమితి వారు 2000 సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం ఆగస్టు 12నాడు ఒక ప్రత్యేక నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం నినాదం ' విభిన్న సందర్భాలలో – ఉమ్మడి ఆకాంక్షలు' అనే నినాదంతో నిర్వహిస్తున్నారు. దీని యొక్క ప్రధాన ఉద్దేశం యువతకు సంబంధించిన సమస్యలు, విద్య, ఉపాధి, శిక్షణ, రాజకీయ, సాంస్కృతిక, సామాజిక, ఆర్థిక రంగంతో సహా వివిధ రంగాలలో యువత ప్రాధాన్యత గురించి తెలియజెప్పడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం" అని అన్నారు. " యువశక్తితోనే ఏ దేశ ప్రగతియైన ఆధారపడి ఉంటుంది. యువత ఆలోచనలు మెరుపువేగం. చేతులలో చురుకుదనం, వాళ్ళ తలుచుకుంటే ఏదైనా చేసి చూపించే సత్తా వాళ్ళ స్వంతం. యువత బాధ్యతతో మెలగాలి. తమ కుటుంబాలను, సమాజాన్ని, దేశాన్ని కాపాడాలి. ఈనాడు సమాజంలో శాస్త్ర సాంకేతిక రంగాలలో క్రొత్త క్రొత్త సాంకేతికత వచ్చింది. ఆ సాంకేతికతలను అందిపుచ్చుకొని విద్యా, ఉపాధి రంగాలలో పురోభివృద్ధి సాధించాలంటే ఏకాగ్రత, పట్టుదల, కృషి ఎంతైనా అవసరం. యువతలో కొందరు మద్యపానము, ధూమపానం అలాగే మాదకద్ర వ్యాలను అధికంగా వినియోగించడంతో పాటు తమ విలువైన సమయాన్ని సోషల్ మీడియా మరియు అంతర్జాలంలో వృథా చేస్తున్నారు. ప్రపంచంలో యువశక్తి అధికంగా ఉన్న దేశాలు ఇండియా, చైనా, నైజీరియా, ఇండో నేషియా, పాకిస్థాన్ మొదలగునవి. భారత దేశం కూడా అభివృద్ధి చెందిన దేశాల సరసన ఉండాలంటే అత్యధిక యువశక్తి ఉన్న భారతదేశంలో ప్రభుత్వాలు ఒక దశ, దిశ నిర్దేశించడానికి యువశక్తి అవసరం . అలాగే మన దేశ యువత కూడా అన్ని ఉపాధి రంగాలలో పోటీపడి నూతన సాంకేతికతతో ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకొన్నప్పుడే మన దేశం కూడా పురోభివృద్ధి చెందుతుంది" అని అన్నారు. " యువత విలువలతో కూడిన గుణాత్మక విద్యను అభ్యసించడంతో పాటు దురలవాట్లకు దూరంగా ఉండుట, శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగా, ధ్యానం, ఆధ్యాత్మికతను అలవర చుకోవడం మరియు పౌష్టికాహారం తీసుకుని యువత అన్ని రంగాలలో సర్వతోముఖాభివృద్ధి చెంది దేశ ప్రతిష్ఠను యినుమడింపజేయాలి. దీనికి తల్లిదండ్రులు, పౌర సమాజం, అధ్యాపకులు, ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యారిని, విద్యార్థుల చేత చెడు అలవాట్లకు దూరంగా ఉంటామని, జాతీయ సమైక్యతను, సమగ్రతను కాపాడు తూ దేశ అభివృద్ధిలో పాలుపం చుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. 15 నుంచి 35 సంవత్సరంలు వయసు ఉన్నవారిని యువతగా భావిసాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మధుసూధనరావు , విద్యార్థులు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాలం శ్రీను, జనార్దన్ పాల్గొన్నారు.






## నూకలమర్రిలో ఘనంగా హర్ ఘర్ తిరంగా



**వాస్తవం : వేములవాడ**

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమంలో భాగంగా వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో బుధవారం బీజేపీ మండల అధ్యక్షులు బూరు గుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బూరుగుపల్లి పరమేష్ మాట్లాడుతూ...దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకోవడంతో పాటు ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగుర వేయడం ద్వారా దేశ సమైక్యత సార్వభౌమత్వం దేశభక్తి భావాలను ప్రజల్లో మరింతగా పెం పొందించడమే హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్ర మంలో బీజెపి జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేశం, అధికార ప్రతినిధి సుంకరి నరేందర్, మండల ప్రధాన కార్యదర్శి వనపర్తి పర్శరాములు, తోట శేఖర్, మండల ఉపాధ్యక్షులు గుంటి వంశీ కృష్ణ, మండల కార్యదర్శి రాజేందర్, బూత్ అధ్యక్షులు లింగంపల్లి కిషోర్, సీనియర్ నాయకులు చిట్టితల్లి రవి కిషోర్, గుడిసె రమేష్, జంగం వంశీ, సమోజు గౌతమ్, ఆవునూరి తిరుపతి, నేదూరి లక్ష్మణ్, మారాజు దిలీప్, జంగం సాయి, శ్రీరామోజు శివ, యువకులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### విద్యారంగ సమస్యల పరిష్కారానికి

## సమరశీల పోరాటాలు కొనసాగిద్దాం




**ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి ఎం.డి అన్వర్**

**వాస్తవం : మేడిపల్లి :** బుధవారం నాడు ఏఐఎస్ఎఫ్ మేడ్చల్– మల్కాజ్గిరి జిల్లా సమి తి ఆధ్వర్యంలో స్థానిక ఉప్పల్ డిపో ఏఐ ఎస్ఎఫ్ కార్యాలయం వద్ద 91 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జిల్లా కార్యదర్శి ఎం.డి అన్వర్ మాట్లాడుతూ.... స్వాతంత్ర్యం రాకపూర్వమే దేశంలోనే మొట్ట మొదటి విద్యార్థి సంఘంగా ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో మహానగరంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్, ఆజాద్‌ల ఇంకా ఎందరో వీరుల ఆశయ సాధన కోసం బబ్రుద్దీన్ బాసు, ప్రేమ్ నారాయణ భార్గవ్‌ల నాయకత్వాన 1936 ఆగస్టు12న అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆవిర్భవించిందన్నారు. 90 సంవత్సరాలుగా విద్యార్థుల శ్రేయస్సు కోసం అశేష త్యాగాలు చేస్తూ ఆవిర్భావం నాటి నుంచి నేటివరకు గల్లి నుండి డిల్లీ వరకు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమాలే ఊపిరిగా పాలకులపై అలుపెరుగని సమరశీల పోరాటాలు చేసి దేశంలో ఎన్నో విజయాలు సాధించిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు హరీష్, కృష్ణ, అరవింద్,శ్రీకాంత్, సాయి చరణ్, వంశీ, సాయి,రవి,మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాంపూర్ ఐటిఐలో సీట్ల భర్తీకి జైపూర్ మండలంలో విస్తృత ప్రచారం

**ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై విద్యార్థులకు అవగాహన**

**జైపూర్ : వాస్తవం**

2026-2027 విద్యా సంవత్సరానికి గాను శ్రీరాంపూర్‌లోని ప్రభుత్వ ఐటిఐ/ ఏటిసి లో ఖాళీగా ఉన్న వివిధ ట్రేడుల సీట్ల భర్తీకి బుధవారం జైపూర్ మండలంలో విస్తృత అవగాహన ప్రచారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ టి. సుజాత సూచనల మేరకు, జైపూర్ ఎంపిడిఓ శ్రీపతి బాపురావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. మండల పరిధిలోని మిట్టపల్లి, ముదిగుంట గ్రామాలతో పాటు జైపూర్ మండల కేంద్రంలో ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మరియు కళాశాల ప్రతినిధులు మాట్లాడుతూ, 10వ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ ఉత్తీర్ణులైన విద్యార్థి, విద్యార్థినులకు ఐటిఐ, మరియు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌లో అందుబాటులో ఉన్న కోర్సు లపై పూర్తి అవగాహన కల్పించారు. నేటి ఆధునిక



కాలానికి అనుగుణంగా ప్రవేశపెట్టిన ఈ కోర్సులను పూర్తి చేయడం ద్వారా అద్భుతమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. కోర్సులు పూర్తి చేసుకున్న అభ్యర్థులకు పూణే, బెంగళూరు, ముంబై, చెన్నై వంటి మహానగరాల్లోని ప్రముఖ బహుళజాతి కంపెనీల్లో మంచి జీతం ప్యాకేజీతో క్యాంపస్ సెలక్షన్స్ ఉంటాయని వివరించారు. నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్థానిక సర్పంచులు, ఎంపిడిఓ సహ కారంతో అత్యంత విజయవంతంగా జరిగిన ఈ కార్యక్రమంలో ఐటిఐ కళాశాల సిబ్బంది, ఎంపిడిఓ శ్రీపతి బాపురావు, మిట్టపల్లి గ్రామ సర్పంచ్, ముదిగుంట గ్రామ సర్పంచ్ రవికుమార్, స్థానిక ప్రజాప్రతి నిధులు, గ్రామ స్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అర్హులైన విద్యార్థులు వెంటనే ఐటిఐ కళాశాలను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు.

## సైబర్ నేరాలపై పోలీసుల అవగాహన



**వాస్తవం : చెన్నూర్ ఆర్సీ**

కోటపల్లిమండలం రాపనపల్లిలో సెల్ ఫోన్‌లో మోసాలపై కోటపల్లి పోలీస్‌లు బుధవారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఎస్ ఐ రాజశేఖర్ ఆదేశాల మేరకు హెడ్ కానిస్టేబుల్ బుజ్జి బాబు ప్రజలకు పలు సూచనలు చేశారు. అనుమాన స్పందన లింకులు ఓపెన్ చేయవద్దని స్పష్టం చేశారు . డిజిటల్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ ప్రభాకర్ సర్పంచ్, గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

## సార్వత్రిక టీకాల కార్యక్రమ పరిశీలన



**వాస్తవం : వేములవాడ**

వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ సబ్ సెంటర్‌లో బుధవారం నిర్వహించే సార్వత్రిక వ్యాధి నిరోధక టీకాల కార్య క్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జి ఏం జెలా ఆల్ఫ్రెడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా చిన్నారులు, గర్భిణులకు అందిస్తున్న టీకాల కార్యక్రమాన్ని పరిశీలించి, టీకాల నిల్వ, కోల్డ్ చైన్ నిర్వహణ, టీకాల రికార్డుల నమోదు, సెషన్‌లో ప్రజలకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. టీకాల ద్వారా నివారించగల వ్యాధుల నుంచి చిన్నారులను రక్షించేందుకు అర్హులైన ప్రతి చిన్నారికి, గర్భిణికి నిర్ణీత షెడ్యూల్ ప్రకారం టీకాలు అందేలా చర్యలు తీసుకో వాలని సిబ్బందికి సూచించారు. అదేవిధంగా ప్రజలకు టీకాల ప్రాధాన్యతపై అవగాహన కల్పిస్తూ, టీకా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. సబ్ సెంటర్ పరిధిలో టీకాలకు అర్హులైన పిల్లలు, గర్భిణులందరిని గుర్తించి, ఎవరు టీకాలకు దూరం కాకుండా పర్యవేక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సంపత్ కుమార్, ప్రోగ్రాం ఆఫీసర్ నయీమా, మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ డాక్టర్ ఐశ్వర్య, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# దేశ్ తిరంగా ఐక్యతపై విద్యార్థులకు అవగాహన

**-తిరంగా దేశ ఐక్యతకు ప్రతీక: ఎస్ఐలు శ్రీనివాస్, మహేష్**

**వాస్తవం : కాటారం**

కాటారం మండలం గంగారాం మోడల్ స్కూల్‌లో దేశ్ తిరంగా ఐక్యత సదస్సును నిర్వహించారు. ఆర్వైఏ జిల్లా అధ్యక్షుడు ఆతుకూరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కాటారం ఎస్ఐలు గద్దం శ్రీనివాస్, జక్కుల మహేష్ పాల్గొని విద్యార్థులకు జాతీయ జెండా ప్రాధాన్యం, దేశభక్తి, ఐక్యతపై అవగాహన కల్పించారు. తిరంగా భారతదేశ ఐక్యతకు ప్రతీక అని ఎస్ఐ గద్దం శ్రీనివాస్ అన్నారు. దేశంలో భిన్న భాషలు, మతాలు, సంస్కృతులు ఉన్నప్పటికీ భారతీయత అందరినీ ఒక్కటిగా కలుపుతుందని తెలిపారు. దేశభక్తి అంటే కేవలం నినాదాలు చేయడం కాదని, నిజాయితీగా చదవడం, చట్టాలను గౌరవించడం, పర్యావరణాన్ని పరిరక్షించడం, సమాజానికి సేవ చేయడం కూడా దేశసేవేనని ఎస్ఐ జక్కుల మహేష్ అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, నిజాయితీ, సేవాభావం, పరస్పర గౌరవాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఆర్వైఏ జిల్లా అధ్యక్షుడు ఆతుకూరి శ్రీకాంత్ మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశ బలమని, విద్యార్థులు బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని అన్నారు. కార్యక్రమంలో



ప్రిన్సిపాల్ గోవర్ధన్, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# గుడ్ టచ్.. బ్యాడ్ టచ్‌పై విద్యార్థులకు అవగాహన

**మంచిర్యాల జిల్లా షీ టీమ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు**

**వాస్తవం : జైపూర్ :**

మంచిర్యాల జిల్లా షీ టీమ్ ఆధ్వర్యంలో టేకుమట్ల మండల ప్రజా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థుల భద్రత, బాలల హక్కుల పరిరక్షణపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహిం చారు. మంచిర్యాల జిల్లా షీ టీమ్ ఎస్. ఐ. హైమ ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో షీ టీమ్ సిబ్బంది పాల్గొని విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ లకు మధ్య ఉన్న తేడాలను స్పష్టం గా వివరించారు. అలాగే బాలలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం (పోక్సో), సోషల్ మీడియాను సురక్షితంగా ఉపయోగించే విధానాలు, ఆన్‌లైన్ సైబర్ మోసాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు మాదకద్రవ్యాల వల్ల కలిగే



ప్రమాదకర దుష్ప్రభావాలపై వివ రంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీమ్ అధికారులు మాట్లాడుతూ, అపరిచిత వ్యక్తుల పట్ల విద్యార్థులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి వేధింపు ఎదురైనా భయ పడకుండా ధైర్యంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. అత్యవసర సహాయం కోసం షీ టీమ్ నంబర్ 63039 23700 లేదా పోలీసు అత్యవసర నంబర్లు 100, 112లను సంప్ర దించాలని తెలిపారు. ఆన్‌లైన్ సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 నం బర్‌కు ఫిర్యాదు చేయాలని, మహిళలు ప్రయాణ సమయాల్లో తమ భద్రత కోసం టీ సేఫ్ యాప్‌ను వినియోగించుకోవాలని కోరారు. ఈ అవగాహన కార్యక్రమంలో పాఠశాల హెడ్‌మాస్టర్ జ్యోతి, ఉపాధ్యాయులు ప్రేమలత, షాహిన్, షీ టీమ్ సభ్యులు వనిత, సతీష్‌లతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.




వాస్తవం



# సలఖపూర్‌లో నేరాలకు చెక్..8 సీసీ కెమెరాల ఏర్పాటు

**వాస్తవం : మద్దూరు**



మండల పరిధిలోని సలఖపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ గడిపే మౌనిక అనిల్ కుమార్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఎనిమిది సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. గ్రామంలో నేరాలు, దొంగతనాలను అరికట్టడంతో పాటు అనుమానితులు, అపరిచిత వ్యక్తుల కదలికలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కెమెరాలను చేర్యాల సీఐ రమేష్ నాయక్, మద్దూరు ఎస్ఐ ఎండీ అసిఫ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ రమేష్ నాయక్ మాట్లాడుతూ.. సలఖపూర్ గ్రామంలో ఎనిమిది సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. గ్రామంలో ఎక్కడైనా నేరాలు, దొంగతనాలు జరిగినప్పుడు సీసీ కెమెరాల ద్వారా నిందితులను గుర్తించేందుకు పోలీసులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. అపరిచిత వ్యక్తుల కదలికలను కూడా గుర్తించి,నేరాలను నియంత్రించడంలో సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తాయని అన్నారు. ప్రతి గ్రామంలో ప్రజల భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటు అవసరమని సూచించారు. గ్రామ ప్రజల భద్రత కోసం సర్పంచ్, దాతలు ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎస్ఐ ఎండీ అసిఫ్ అన్నారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉంటూ అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సెట్టె ఐలయ్య, పంచాయతీ కార్యదర్శి అశోక్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా హర్ ఘర్ తిరంగా

**వాస్తవం : చందుర్తి**



స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమంలో భాగంగా చందుర్తి మండలం కేంద్రంలో బుధవారం బీజేపీ మండల అధ్యక్షులు మొకిలె విజేందర్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొకిలే విజేందర్ మాట్లాడుతూ.... దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకోవడంతో పాటు ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయడం ద్వారా దేశ సమైక్యత సార్వభౌమత్వం దేశభక్తి భావాలను ప్రజల్లో మరింతగా పెంపొందించడమే హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. నేటి యువత దేశ చరిత్ర స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను తెలుసుకుని దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, జిల్లా ఉపఅధ్యక్షులు మర్త సత్తయ్య, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొంచెట్టి రాకేష్, మండల ప్రధాన కార్యదర్శి పెరుక గంగరాజు, సీనియర్ నాయకులు చిలుమల హనుమయ్య చారి, చింతకుంట గంగాధర్, మండల ఉపాధ్యక్షులు మట్కం మల్లేశం, యువ మోర్చా మండల అధ్యక్షులు, మోత్కుపల్లి రాజశేఖర్, కిషన్ మోర్చా మండల అధ్యక్షులు, చింతకుంట సాగర్, దళిత మోర్చా మండల అధ్యక్షులు, పాటి సుధాకర్, మండల కార్యదర్శి, ఎగోలపు గణేష్, నాయకులు, మేడిశెట్టి శ్రీహరి తీపి రెడ్డి మనోహర్ రెడ్డి, బోరగయ తిరుపతి, తోట శంకర్, పెరుక రంజిత్, జలగం శ్రీనివాసరావు, యాదన్రావు, సురేష్, నర్సయ్య , మల్లేశం, సింగం రాకేష్, పాల్గొన్నారు.

# యువత తమ హక్కులను తెలుసుకోవాలి

**వాస్తవం : సిరిసిల్ల**




యువత తమ హక్కులను తెలుసుకోవడంతో పాటు, ఇతరుల హక్కులను గౌరవిస్తు సమాజ అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషించాలని లోక్ అదాలత్ సభ్యులు చింతోజు భాస్కర్ పిలుపునిచ్చారు. సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ యువజన దినోత్సవం-2026 సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు, జిల్లా ఇంఛార్జి ప్రధాన న్యాయమూర్తి బి పుష్పలత ఆదేశాలతో సీనియర్ సివిల్ జడ్జి, కార్యదర్శి, పి లక్ష్మణాచారి సమన్వయంతో సాధికారిత యువత అనే ఇతివృత్తంతో అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చింతోజు భాస్కర్ మాట్లాడుతూ.. యువతలో చట్టపరమైన అవగాహన,హక్కులు-బాధ్యతలపై చైతన్యం, న్యాయ సహాయం పొందే విధానం, సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా వ్యవహరించాల్సిన అవసరం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్ రమాదేవి, లోక్ అదాలత్ సభ్యులు, న్యాయవాదులు గుర్రం ఆంజనేయులు, న్యాయవాదులు కుంట శ్రీనివాస్,అరుణ రాఘవపురం, బూర మధుసూదన్, పారా లీగల్ వాలంటీర్ మోర శైలజ, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరి పోరాట స్ఫూర్తితో విద్యార్థుల సమస్యలపై పోరాడుదాం

**మల్లారపు ప్రశాంత్**



**వాస్తవం : వేములవాడ**

భారత విద్యార్థి ఫెడరేషన్ వేములవాడ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ మాజీ అఖిల భారత అధ్యక్షులు సీతారాం ఏచూరి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ....విద్యార్థి ఉద్యమ నాయకుడిగా, వామపక్ష ఉద్యమ నేతగా, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం జీవితాంతం పోరాడిన సీతారాం ఏచూరి జయంతి సందర్భంగా ఆయన ఆశయ సాధన కోసం నేటి తరం విద్యార్థులు విద్యారంగ సమస్యలపై పోరాడుదామని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు కడారి శివ, నాయకులు సాయిరాం, అఖిల్, పృథ్వీ, విక్రమ్, తరుణ్, జశ్వంత్, సాయితేజ, ముబారక్, స్నేహిత, ఆఫియా, ప్రవళిక, అంజలి, రమ్యశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను సమీక్షించిన ఎమ్మెల్యే జీఎంఆర్



**వాస్తవం : పటాన్‌చెరు**

రాబోయే స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని.. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో నిర్వహించనున్న వేడుకల పై పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. బుధవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని మండల విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులతో వేడుకలపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రతి ఏటా మాదిరిగానే సంస్కృతిక కార్యక్రమాలు, మార్చ్ ఫాస్ట్, తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సాంస్కృతిక కార్యక్ర మాలలో పాల్గొన్నే ప్రతి పాఠశాలకు ఐదు వేల రూపాయల నగదు బహుమతితో పాటు, ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన పాఠశాలలకు 20 వేలు, 15 వేలు, 10 వేల రూపాయలు అందించనున్నట్లు తెలిపారు. దేశ స్వాతంత్ర ఘట్టాలను, సంస్కృతిని మరిపించేలా కార్యక్రమాలు రూపొందించాలని సూచించారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు

**జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**



**వాస్తవం : సిరిసిల్ల:** భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేస్తున్నామ ని రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తెలిపారు. ఈ నెల 15వ తేదీన జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించనున్న భారత స్వాతంత్ర్య వేడుకల ఏర్పాట్లను జిల్లా అదనపు కలెక్టర్, అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గడ్డం నగేష్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ డిఓ సిరిసిల్ల శ్రీధర్ బాబు, సిరి సిల్ల తహసీల్దార్ మహేష్ కుమార్, కలెక్టరేట్ ఏవో రాంరెడ్డి పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**ఆర్డీవో రామ్మూర్తికి వినతి పత్రం అందజేసిన ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ**

**వాస్తవం : హుస్నాబాద్ :**



రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూపీఎస్సీ) ఆధ్వర్యంలో బుధవారం హుస్నాబాద్ రెవిన్యూ డివిజన్ అధికారి రామ్మూర్తికి డి టి ఎఫ్ నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... పిఆర్సీ ప్రకటించాలని, పెండింగ్ డిఎలు ప్రకటించాలని,పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సిబ్బంది నియామకం లేకపోవడం, బదిలీలు పదోన్నతులు, పెండింగ్లో ఉన్న ఆర్థిక ప్రయోజనాలు తదితర సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఈ సందర్భంగా కోరారు. కాగా ఉపాధ్యాయులు ప్రధానంగా కొన్ని డిమాండ్లు ప్రభుత్వం ముందు ఉంచినట్లు పేర్కొన్నారు. ఇందులో పిఆర్సి నివేదిక వెంటనే అమలు చేయడం, ఉపాధ్యాయుల, పెన్షనర్లకు బకాయిలుగా ఉన్న ఆరు విడతల డీఏలను విడుదల చేయడం, ఉద్యోగులు, పెన్షనర్ల పెండింగ్ బకాయిలు చెల్లించడం, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడం, సిపిఎస్ను రద్దు చేయడం వంటి డిమాండ్లను వినతిపత్రంలో పొందుపరిచినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎస్ ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ వి. వెంకట రమణారెడ్డి, గద్దం లక్ష్మారెడ్డి, హుస్నాబాద్, అక్కన్నపేట మండలాల అధ్యక్ష కార్యదర్శులు సంపత్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఈర్యా నాయక్, మల్ల య్య, డిటిఎఫ్ నాయకులు చింతకింది శ్రీనివాస్, రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా వార్డు సభ్యుల ఫోరం అధ్యక్షుడిగా గాంతి అశోక్



**వాస్తవం : మనోహరాబాద్:**

మనోహరాబాద్ మండలంలోని పరికిబండ గ్రామపంచాయతీ 6వ వార్డు సభ్యులు గాంతి అశోక్ ను మెదక్ జిల్లా వార్డు సభ్యుల ఫోరం అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పరికి బండ,గౌతోజీగూడెం,పోతారం గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం మండల కేంద్రమైన మనోహరాబాద్ లో గాంతి అశోక్ కు శాలువాలతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. గాంతి అశోక్ మాట్లాడుతూ వార్డు సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ,ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌతోజీగూడెం సర్పంచ్ నాగ రాజు, ఉప సర్పంచ్ ఎర్ర నాగరాజు,కాంగ్రెస్ పార్టీ నాయ కులు పుట్ట మహేందర్,మంచ శ్రీరామ్,భగవాన్, యాదగిరి, సత్య నారాయణ రెడ్డి,శ్రీశైలం,నర్సింలు,ఆనంద్,నవీన్ గౌడ్, మహేష్,క్రాంతి కుమార్,నాగరాజు, సురేష్,బాబు పాల్గొన్నారు.

# మట్టి తరలిస్తున్న జెసిబి, ట్రాక్టర్లు పట్టివేత

**వాస్తవం : మాడుగుల**



రంగారెడ్డి జిల్లా మాడుగుల మండల పరిధిలోని నర్సయపల్లి గ్రామ శివారులో మధ్యాహ్నం రెండు గంటల సమయంలో మాడ్గుల పోలీసు సిబ్బంది నరసాయిపల్లి గ్రామ శివారులో గస్తీ నిర్వహిస్తుండగా గ్రామ శివారు గల చెరువు నుండి గ్రామంలోకి మట్టితో నిండిన ట్రాక్టర్లు.ఒక జెసిబి వస్తుండగా అట్టి వాటిని ఆపి తనిఖీ చేయగా అందులో రెండు ట్రాక్టర్లతో పూర్తిగా చెరువులో నుండి మట్టి నింపబడి ఉన్నది అట్టి డ్రైవర్లను మట్టి రవాణా అనుమతులు అడగగా తమ వద్ద ఎలాంటి అనుమతులు లేవని తెలిపినారు ఇట్టి మట్టిని జెసిబితో నింపినారు అని తెలిపారు వారు ట్రాక్టర్లు నర్సాయిపల్లి గ్రామం మాడుగుల మండలం,మరొక ట్రాక్టర్ ను పరిశీలించగా దాని నెంబర్.9655 గా ఉన్నది దాని డ్రైవర్ పేరు అడగగా కడారి పద్మయ్య:నరసాయిపల్లి గ్రామం మాడుగుల మండల్ తెలిపినాడు ఓనర్ వివరాలు అడగగా బొజ్జ రాజవర్ధన్ రెడ్డీ నివాసం నరసాయిపల్లి గ్రామం, మాడుగుల మండలం అని తెలిపినారు.జెసిబి వివరాలు.డ్రైవరు ఇసాన్ అన్సారీ. నివాసం కొల్కూలపల్లి జెసిబి ఓనర్. వడ్డేపల్లి యాదయ్య.నివాసం కొలుకులపల్లి గ్రామం మాడుగుల.మట్టిని ఎటు వంటి అనుమతులు లేకుండా దొంగత నంగా నరసాయిపల్లి చెరువు నుండి తీసుకొని వస్తున్నారని తెలిపారు ఇలా మట్టి అక్రమ రవాణా చేసి పర్యావరణానికి హాని చేస్తున్న వీరికి తగు చర్య నిమిత్తం డ్రైవర్లతో సహా రెండు ట్రాక్టర్లు ఒక జెసిబిని మాడుగుల పోలీస్ స్టేషన్కు తరలించి దర్యాప్తు చేస్తున్నామని మాడుగుల పోలీసులు తెలిపారు.

# జెండా ఎగురవేసి దేశభక్తిని చాటాలి

**తోకల శ్రీనివాసరెడ్డి**



**వాస్తవం : రాజేంద్రనగర్**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి దేశభక్తిని చాటాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం కాటేదాన్ డివిజన్ సాయిబాబా నగర్ లో త్రివర్ణ పతాకాలను స్థానిక ప్రజలకు పంపిణీ చేశారు. ప్రతి కుటుంబం ఆగస్టు 15న దేశభక్తి చాటుతూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని సూచించారు. దేశ ఐక్యత ప్రతిబింబించేలా ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్, సంతు గౌడ్, రావుల భాస్కర్, శ్రీకాంత్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, వెంకటరమణ, రమేష్ రెడ్డి, రాజు, స్వామి, బొమ్మరాజు, నరసింహ, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# దేశంలోనే ఏ ఐ ఎస్ ఎఫ్ మొట్టమొదటి విద్యార్థి సంఘం

**ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఉమా మహేష్**

**వాస్తవం : కుత్బుల్లాపూర్ ఆర్సీ**



అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ 91వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బుధవారం షాపూర్ నగర్లో ఏర్పాటుచేసిన ఏఐఎస్ఎఫ్ పతాకావిష్కరణ కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఉమా మహేష్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఏఐఎస్ఎఫ్ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం సాధన కోసం దేశవ్యాప్తంగా ఉన్నటువంటి విద్యార్థులు అందరిని ఐక్యం చేసి పోరాటం నిర్వహించిన ఘనత ఈ దేశంలో కేవలం ఏఐఎస్ఎఫ్కు మాత్రమే దక్కుతుందని అన్నారు. ఈ దేశ భవిష్యత్తు నిర్మించాలని సదుద్దేశంతో దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర ఏఐఎస్ఎఫ్ కు ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు వంశీ జస్వంతు ,మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు శ్రీనివాస్, స్వామి ,మహేష్ మహేందర్ శ్రీనివాస్, రమేష్, వినయ్, కీర్తిలతో పాటు సిపిఐ నాయకులు హరినాథ్, సంకిరెడ్డి నరసింహారెడ్డిలు తదితరులు పాల్గొన్నారు.

**అర్హులైన వారు చేయూత పెన్షన్‌కు**

# దరఖాస్తు చేసుకోవాలి

**కమిషనర్ తిరుపతి**

**వాస్తవం : అందోల్:**



అర్హులైన లబ్ధిదారులు చేయూత పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆందోల్ జోగిపేట మున్సిపల్ కమిషనర్ తిరుపతి తెలిపారు. ఆయన మాట్లాడుతూ చేయూత పెన్షన్లో వితంతు, ఒంటరి మహిళ, కల్లుగీత, చేనేత, వికలాంగుల కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. నీకో సం ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్, రేషన్ కార్డు, వికలాం గులకు అయితే సదరం క్యాంప సర్టిఫికెట్ సంబంధిత సర్టిఫి కెట్ చేయాలని పేర్కొన్నారు. జత చేసిన దరఖాస్తులను ఈ నెల 31 తేదీ లోగా చేసుకోవాలని తెలిపారు.

# కిరాణా షాప్ పేరుతో అక్రమ మద్యం అమ్మితే కఠిన చర్యలు

వాస్తవం : మాడుగుల

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్,ఆమనగల్ పరిధిలోని నాలుగు మండలాల్లో ప్రజలకు మత్తు కలిగించే పదార్థాలను అక్రమంగా విక్రయిస్తున్నారా అనే అంశంపై అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.ఇందులో భాగంగా కిరాణా దుకాణాలు,పాన్ షాపులు,ధాబాలు,హోటళ్ల తదితర ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు.ధాబాలు,హోటళ్లలో అక్రమంగా మద్యం విక్రయించడం,అనుమతి లేకుండా మద్యం తాగించడం లేదా విక్రయించడం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఎక్సైజ్ చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.అదేవిధంగా కిరాణా దుకాణాల్లో ప్రజలకు హానికరమైన మత్తు పదార్థాలను విక్రయించినా, అక్రమ సారా తయారీకి ఉపయోగించే బెల్లం,నల్లబెల్లం, పటిక తదితర పదార్థాలను అక్రమంగా నిల్వ ఉంచినా లేదా విక్రయించినా సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ ప్రత్యేక తనిఖీల్లో భాగంగా కడ్తాల్ మండలం చరికొండ గ్రామం నుంచి అక్రమంగా సారా సరఫరా చేస్తున్న ఒక వ్యక్తిని అధికారులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు.అతని వద్ద నుంచి ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకోవడంతో పాటు సుమారు 8 లీటర్ల అక్రమ సారాను సీజ్ చేశారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి,తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టారు.సారాయి, అక్రమ మద్యం తయారీ,రవాణా,విక్రయాలు లేదా గంజాయి, మాదక ద్రవ్యాలు ప్రభుత్వం నిషేధించినా మత్తు పదార్థాల అక్రమ విక్రయాలు ఎక్కడైనా జరుగుతున్నట్లు ప్రజలు గమనించినట్లయితే వెంటనే ఎక్సైజ్ శాఖ అధికారులకు సమాచారం అందించాలని అధికారులు కోరారు.వివిధ కేసులో పట్టుబడిన అక్యూస్డ్ (నిందుతులు) లను మండల ఎమ్మార్వోలకు మాడుగులలో బౌండోవర్ చేయటం జరిగింది.ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆమనగల్ స్టేషన్ సీఐ బాధ్యనాథ్ చౌహాన్ తెలిపారు.



# ప్రభుత్వం తక్షణం పి ఆర్ సి ప్రకటించాలి



వాస్తవం : చందుర్తి

ఉపాధ్యాయ పోరాట సంఘాల కమిటీ ఆధ్వర్యంలో అపరిష్కృతంగా ఉన్న విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలపై దశలవారి పోరాటంలో భాగంగా బుధవారం చందుర్తి మండల తహసిల్దార్‌కి ముఖ్యమంత్రికి చేరేలా వినతి పత్రం సమర్పించారు. 2023 జులై లో ప్రకటించాల్సిన పిఆర్ సి ఇప్పటివరకు ఎలాంటి ఊసే లేదని,లేకపోగా 6 డిఎలు పెండింగ్‌లో ఉన్నాయి.అదేవిధంగా, కేంద్ర ప్రభుత్వం, సుప్రీంకోర్టు 2003 డిఎస్సి వారికి పాత పెన్షన్ వర్తింపజేయాలని సూచించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉదాసీనంగా వ్యవహరిస్తుంది.సిపిఎస్ ను రద్దు చేయాలని, 27 వేల పాఠశాల మూసివేతను నిరసిస్తూ అదేవిధంగా డి ఈ ఓ,డిప్యూటీ ఈ, ఎంఈఓ పోస్టులను వెంటనే మంజూరు చేయాలని ,హెల్త్ కార్డులను సరైన గైడ్లెన్స్ తో వెంటనే విడుదల చేయాలనే తదితర డిమాండ్ల తో నాలుగు దశలుగా పోరాట కార్యక్రమాలను యుఎస్ పి సి చేపట్టింది.ఈ కార్యక్రమంలో వంగ తిరుపతి, మందాడి శ్రీనివాస్, ఎడ్ల కృష్ణ చైతన్య,గుండబోయిన శ్రీనివాస్ యాదవ్,తక్కెళ్ల లచ్చిరెడ్డి,అంబటి శంకర్,గుడిమల్ల సురేష్, కొత్తూరి శ్రీధర్,జలంధర్ రెడ్డి,టి అగ్రవ చారి,జి బాలకిషన్, బంద శంకర్,ప్రసాద్,రవికుమార్,ఎస్ మహేష్, పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత అందరి బాధ్యత

## జిల్లా రవాణా అధికారి డి శ్రీనివాస్

వాస్తవం : ఎల్లారెడ్డిపేట





జిల్లా కలెక్టర్,రవాణా శాఖ కమిషనర్,ఆదేశాల మేరకు రోడ్డు భద్రత అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు జిల్లా రవాణా శాఖ అధికారి డి శ్రీనివాస్ తెలిపారు. రోడ్డు భద్రతా నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించి ప్రమాదాలను నివారించాలని జిల్లా రవాణా శాఖ అధికారి డి శ్రీనివాస్ సూచించారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో బుధవారం జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు పాఠశాల బస్సుల డ్రైవర్లు, పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండలంలోని గొల్లపల్లి నుండి 50 మంది ఆటో డ్రైవర్లు పాఠశాల బస్సు డ్రైవర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లు, ఇతర వాహనాల్లో ప్రయాణించే వారు సీటు బెల్ట్ ధరించాలని సూచించారు. డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని తెలిపారు.వాహనం నడిపే సమయంలో సెల్‌ఫోన్ వినియోగించకుండా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని చెప్పారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను, విద్యార్థులను అనుమతించ రాదని.పాఠశాల విద్యార్థులు రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, జీబ్రా క్రాసింగ్, ట్రాఫిక్ సిగ్నల్స్ ను వినియోగించాలని అధికారులు అవగాహన కల్పించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, పరిసరాల్లోని వాహనదారులకు రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన కల్పించాలని సూచించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ పృథ్వీరాజ్ వర్మ, సిఐ ఓ వెంకటేష్, జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు మనోరచా రి, స్థానిక సర్పంచ్ ఎనగందుల నర్సింలు, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, మోటార్ డ్రైవింగ్ స్కూల్ నిర్వాహకులు, మండలంలోని ఆటో డ్రైవర్లు, బస్సు డ్రైవర్లు, పాఠశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక ఆధ్వర్యంలో

# ఘన వ్యర్థాల నిర్వహణపై అవగాహన



వాస్తవం : హుస్నాబాద్

హుస్నాబాద్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్--2016పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు బుధవారం మున్సిపల్ కార్యాలయంలో కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి దండి లక్ష్మి గారు మాట్లాడుతూ,ప్రజలు తమ ఇళ్లలో ఉత్పత్తి అయ్యే చెత్తను నాలుగు రకాలుగా తడి చెత్త, పొడి చెత్త, ప్రమాదకర చెత్త మరియు శానిటరీ చెత్తను వేర్వేరుగా చేసి, పురపాలక సంఘ వాహనాలకు అందించాలని తెలిపారు. పట్టణ పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి, మున్సిపాలిటీకి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ శ్రీమతి చిత్తారి పద్మ,కౌన్సిలర్లు బొల్లిశెట్టి రాజు,సంపత్,వరప్రసాద్,బొల్లి శ్రీనివాస్ ,వైద్యం కిరణ్ ప్రసాద్,గాదెపాక రవీందర్,బత్తుల స్వరూప, మున్సిపల్ అధికారులు శానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం, టీపీఎస్ సంధ్య,శంకర్,శివకుమార్,రవికుమార్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వార్డు మెంబర్ల ఫోరం అధ్యక్షుడిగా ప్రశాంత్

వాస్తవం : మద్దూరు

తెలంగాణ రాష్ట్ర వార్డు మెంబర్ల ఫోరం ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు ముక్క అనిల్ నేతృత్వంలో కొమురవెల్లి మండల కమిటీ ఎన్నికలు నిర్వహించారు. అయినాపూర్ 6వ వార్డు సభ్యుడు మొగుళ్ల ప్రశాంత్‌ను మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ వార్డు మెంబర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, ఆరోగ్య భద్రత, ఐడీ కార్డులు, గౌరవ వేతనం కోసం పార్టీలకతీతంగా పోరాడుతానన్నారు.కమిటీ గౌరవ అధ్యక్షురాలుగా పిన్నింటి రేఖ,గొల్లపల్లి రాజమణి, ఉపాధ్యక్షురాలు ముత్యం స్వప్న,ములుగు చంద్రమౌళి,ప్రధాన కార్యదర్శులుగా చింతల పర్శరాములు,చెక్కలి అంజలి,చించు శ్రీనివాస్, బ్రాహ్మణపల్లి బాబు,కార్యదర్శులుగా ఎక్కాల దేవి మహేష్,మాట్ల మురళిని,ఐలయ్యలను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



జర్నలిస్ట్ సంక్షేమ సంఘం
Regd 914/2015
జర్నలిస్ట్ సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్ట్ హక్కుల కోసం....
వార్తా ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం:: 9618616110

# ముత్యాలమ్మ గుడిలో ఆషాడ అమావాస్య పూజలు

## హాజరైన కౌన్సిలర్,చైర్మన్

వాస్తవం : అందోల్:ఆషాడ అమావాస్య సందర్భంగా జోగిపేట మున్సిపల్ పరిధిలోని ముత్యా లమ్మ దేవాలయంలో అమావాస్య పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుండి వివిధ కార్యక్రమాలలో భాగంగా అభిషేకం,వాసవిమహి ళల చే లలిత పారాయణం,కుంకుమార్చనలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు. దీనికి మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి, 16వ వార్డుకౌన్సిలర్ పట్లోళ్ల శ్రీనివాస్ హాజరై అమ్మవారికిప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని దశాబ్దాలుగా అమ్మవారికి గ్రామ ప్రజలు, వైశ్య సంఘం నాయకులు వాసవి మహిళలు పూజలు చేస్తూనే ఉన్నారని ఆ తల్లి పట్టణ ప్రజలను చల్లగా చూడాలని వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో పదవ వార్డు కౌన్సిలర్ పట్లోళ్ల రేఖప్రవీణ్, ఆలయ కమిటీ సభ్యులు కట్కం ప్రవీణ్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## తెలంగాణ అస్పైర్ సమ్మిట్ 3.0కు

# ఉప్పల్ నారాయణ పాఠశాల ఎంపిక

**మేడిపల్లి : వాస్తవం**

నారాయణ విద్యాసంస్థలు నిర్వహించిన తెలంగాణ అస్పైర్ సమ్మిట్ 3.0 ఎంపిక ప్రక్రియలో 2025--26 విద్యా సంవత్సరానికి ఉప్పల్ నారాయణ పాఠశాల ఎంపిక కావడం విశేషం. ఈ సందర్భంగా ఆగస్టు 11న హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో ఘన అభినందన సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నారాయణ స్కూల్స్ డైరెక్టర్ శ్రీమతి పి.రమాదేవి ప్రెసిడెంట్ పునీత్ హాజరయ్యారు. 2025-26 విద్యాసంవత్సరంలో అత్యల్ప డ్రాపౌట్ శాతం నమోదు చేసినందుకు ఉప్పల్ నారాయణ బ్రాంచ్‌ను ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు  ప్రవీణ చౌదరి, వైస్ ప్రిన్సిపల్స్, అకడమిక్ టీమ్ మరియు ఇతర సిబ్బందిని సత్కరించి, రూ. 20,000 నగదు పురస్కారంతో పాటు జ్ఞాపికలను అందజేశారు.సన్మాన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ప్రవీణ చౌదరి మాట్లాడుతూ, విద్యా ప్రమాణాల పెంపు కోసం సెంట్రల్ స్థాయిలో రూపొందించిన క్రమబద్ధమైన ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేయడమే ఈ విజయానికి ప్రధాన కారణమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నారాయణపాఠశాలల జీఎం గోపాల్ రెడ్డి , ఏజీఎం బాల పరమేశ్వర్ , వివిధ విభాగాల ఆర్‌డిడి హెడ్‌లు, కోఆర్డినేటర్లు, హెచ్ఆర్ కమిటీ సభ్యులు మరియు సెంట్రల్ ఆఫీస్ అకడమిక్ టీమ్ సభ్యులు పాల్గొని ఉప్పల్ బ్రాంచ్‌ను అభినందించారు.అలాగే తెలంగాణలోని అన్ని నారాయణ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అడ్మిన్ టీమ్ సభ్యులను శిల్పకళా వేదికకు ఆహ్వానించి,వారి సేవలను కూడా కొనియాడారు. ఈ కార్యక్రమం విద్యా రంగంలో నాణ్యత, క్రమశిక్షణ మరియు విద్యార్థుల అభివృద్ధికి నారాయణ విద్యాసంస్థలు ఇస్తున్న ప్రాధాన్యతను మరోసారి చాటిచెప్పింది.



# ఉద్యాన వన పంటలతో అధిక దిగుబడులు

## ఎఓ పున్నం చందర్ రెడ్డి

**వాస్తవం : చిగురుమామిడి**

ఆయిల్ ఫాం వంటి ఉద్యాన వన పంటల సాగు చేయడంతో రైతులు అధిక దిగుబడులు పొందుకోవాలని మండల వ్యవసాయ అధికారి పున్నం చందర్ రెడ్డి తెలిపారు.ఎల్ నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని బుధవారం కొండాపూర్‌లో కంటింజెన్సీ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి పున్నం చందర్ రెడ్డి మాట్లాడుతూ వరి పంట పూర్తిగా నీటి ఆధారిత పంట అని ఈ పంట చివరి దశ వరకు నీటి వినియోగం ఉంటుందన్నారు. కానీ ప్రస్తుత పరిస్థితులలో తక్కువ వర్షపాతం వలన పంట చివరి వరకు నీరు లభించే అవకాశం లేదని కావున తక్కువ నీటి వినియోగంతో పండించే ఆరుతడి పంటలు మొక్కజొన్న, వేరుశనగ,పప్పు దినుసుల వంటి వివిధ రకాల పంటలు పండించి లబ్ధి పొందాలని సూచించారు.ప్రభుత్వం ఉద్యాన వన పంటల సాగును,ఆయిల్ ఫామ్ పంట సాగును ప్రోత్సహిస్తున్నారు.వాటి సాగుకు అందిస్తున్న సబ్సిడీ వివరాలను రైతులకు వివరించారు.ఈ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మార్క రాజు కుమార్,పంచాయతీ కార్యదర్శి అమృత వర్షిణి,వ్యవసాయ విస్తరణ అధికారి సౌమ్య,వార్డు మెంబర్లు,గ్రామ రైతులు పాల్గొన్నారు



# వెల్ నెస్ ఫ్యామిలీ కార్డును ప్రారంభించిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే

## వి. నవీన్ యాదవ్

**వాస్తవం : జూబ్లీహిల్స్**

తెలంగాణ రాష్ట్రం హైదరాబాదు లోని జూబ్లీహిల్స్( నియోజవర్గం) చెక్‌పోస్ట్ రోడ్-05లోని స్ప్రింట్ దయాగ్నస్టిక్ సెంటర్ నాలుగో (4 వ)వార్షికోత్సవ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్  పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఆసుపత్రి యాజమాన్యం,డాక్టర్ భరత్,డాక్టర్ కార్తీక్,తరుణ్,లక్ష్మి, ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ కి ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు.అనంతరం కుటుంబ ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని రూపొందించిన కుటుంబ వెల్‌నెస్ ఫ్యామిలీ కార్డును ఎమ్మెల్యే  వి. నవీన్ యాదవ్  ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..జూబ్లీహిల్స్‌లో ఈ దయాగ్నోస్టిక్ సెంటర్‌గా ప్రారంభమైన స్ప్రింట్ దయాగ్నోస్టిక్ సంస్థ  6 శాఖలుగా విస్తరించడం అభినందనీయమని అన్నారు..ప్రజలకు నాణ్యమైన వైద్య పరీక్షలు అందుబాటులోకి తీసుకురావడంలో సంస్థ చేస్తున్న కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు.




## మేడ్చల్, కిష్టాపూర్,డివిజన్లో

# కాంగ్రెస్ కమిటీల బలోపేతంపై సమావేశం



**మేడిపల్లి : వాస్తవం**

సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడ్చల్, కిష్టాపూర్ డివిజన్‌లో డివిజన్ కాంగ్రెస్ పార్టీ కమిటీలు, కమిటీలోని అన్ని అనుబంధ సంఘాల అధ్యక్షుల పేర్ల సేకరణ కోసం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాప రాజు, మల్లేష్ గౌడ్  ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్,మేడ్చల్ నియోజకవర్గం ఎస్ ఐ ఆర్  ఇన్‌చార్జి గజ్జల కాంతం హాజరయ్యారు.మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి,మాజీ డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,ఈ సందర్భంగా డివిజన్ స్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం, పార్టీ అనుబంధ సంఘాలకు సమర్థవంతమైన నాయకత్వాన్ని ఏర్పాటు చేయడం, ప్రతి విభాగంలో పార్టీ కార్యకలాపాలను విస్తృతం చేయడంపై నాయకులతో చర్చించారు.అనుబంధ సంఘాల అధ్యక్షుల పేర్ల సేకరణ ప్రక్రియను సమన్వయంతో పూర్తి చేసి, పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేయాలని నాయకులకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పీసరి మైపాల్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,డీసీసీ అధికార ప్రతినిధి సత్యనారాయణ, డీసీసీ ఉపాధ్యక్షులు  బాలు రెడ్డి, మాజీ మేడ్చల్ మున్సిపాలిటీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కౌన్సిలర్లు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు,డివిజన్‌కమిటీ సభ్యులు,అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ఎస్ఐ తోట తిరుపతి**




**వాస్తవం : బెజ్జంకి**

సైబర్ నేరాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని బెజ్జంకి ఎస్ఐ తోట తిరుపతి స్పష్టం చేశారు.బుధవారం బెజ్జంకి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ నేరాల పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ తోట తిరుపతి మాట్లాడుతూ యువత మారక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని గంజాయి,డ్రగ్స్‌కు బానిసలు కాకూడదని సూచించారు.అపరిచిత వ్యక్తుల నుండి సెల్ ఫోన్‌కు ఫోన్ కాల్స్ వచ్చిన,ఓటీపీలు అడిగిన సమాచారం ఇవ్వకూడదన్నారు.మండల పరిధిలో ఎవరైనా గంజాయి గానీ,డ్రగ్స్ గాని విక్రయించిన పోలీసులకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు.యువత చదువులో ముందంజలో ఉండి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు పేరు ప్రతిష్టలు తేవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బెజ్జంకి పోలీస్ సిబ్బందితోపాటు,కళాశాల లెక్చరర్లు,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# చుంచనకోట గ్రామంకు సీసీ కెమెరాల రక్షణ కవచం

**జిల్లా అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్**

**వాస్తవం : మద్దూరు**

చేర్యాల మండలం చుంచనకోట గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ కోసం ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను సిద్దిపేట జిల్లా అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్ ప్రారంభించారు.సర్పంచ్ గొర్రె శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రిబ్బన్ కట్ చేసి కెమెరాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ గ్రామంలోని ప్రధాన కూడళ్లు,రద్దీ ప్రాంతాలు, సమస్యాత్మక ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల 24 గంటల పాటు నిఘా కొనసాగుతుందని తెలిపారు.నేరాలు,దొంగతనాలు జరిగినప్పుడు నిందితులను త్వరగా గుర్తించేందుకు సీసీ కెమెరాల ఫుటేజీ ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రజలు,వ్యాపారులు తమ ఇళ్లు,దుకాణాల వద్ద కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుని పోలీసులకు సహకరించాలని కోరారు.సర్పంచ్ గొర్రె శ్రీనివాస్ మాట్లాడుతూ..ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం అని అన్నారు. కెమెరాల ఏర్పాటుకు ఆర్థిక సహాయం అందించిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం దాతలను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో చేర్యాల సీఐ రమేష్ నాయక్,



ఎస్ఐ అపూర్వ రెడ్డి,ఉపసర్పంచ్ వట్టిపల్లి ఆగయ్య,వార్డుసభ్యులు,గ్రామ పెద్దలు,మాజీ ప్రజాప్రతినిధులు,పంచాయతీ పాలక వర్గ సభ్యులు,పోలీసులు,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## వెంగళ వెంకటేశం మృతి వెనుక

# సూత్రధారులను బయటపెట్టాలి

**బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్**

**మృతుని కుటుంబానికి పరామర్శ**

**కుటుంబానికి భరోసా**



**వాస్తవం : సిరిసిల్ల**

సిరిసిల్లలో మృతి చెందిన వెంగళ వెంకటేశం కుటుంబాన్ని బుధవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు పరామర్శించారు. వెంకటేశం హత్య వెనుక ఉన్న అసలు సూత్రధారులను బయటకు తేవాలని, బాధిత కుటుంబానికి ఇల్లు నిర్మించి ఇస్తాం.. కుమార్తె విద్య, భవిష్యత్ బాధ్యత నాదే అని కేటీఆర్ భరోసా ఇచ్చారు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిష్పక్షపాత దర్యాప్తు చేయాలని కోరారు. వెంకటేశం మృతిపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన కేటీఆర్ ఆయన భార్య, తల్లి, కుమార్తెను ఓదార్చారు. కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని, న్యాయం జరిగే వరకు బాధిత కుటుంబం వెంటే ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. వెంకటేశం మృతికి దారితీసిన పరిస్థితులపై సమగ్ర దర్యాప్తు జరిపి, ఘటన వెనుక అసలు కారణాలు, బాధ్యులు, సూత్రధారులు ఎవరైనా వారిని వెలుగులోకి తీసుకురావాలని పోలీసులను డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హత్య రాజకీయాలు చేస్తున్నదని కేటీఆర్ అన్నారు. రాజకీయంగా తమను ఎదుర్కోవాలంటే ఎన్నికల్లో తలపడాలని, రాజకీయ విమర్శలు చేయవచ్చని, కేసులు పెట్టవచ్చని, కానీ సామాన్య ప్రజలను రాజకీయాలకు బలిపశువులుగా మార్చడం ఏమాత్రం సమర్థనీయం కాదని కేటీఆర్ అన్నారు. రాజకీయ లబ్ధి కోసం అవసరమైతే మనుషుల ప్రాణాలు తీసే స్థాయికి రాజకీయాలు దిగజారడం అత్యంత బాధాకరం. తెలంగాణ రాజకీయాల్లో దాదాపు 20 ఏళ్లుగా తాను ఉన్నానని, ఇంత దిగజారిన, ఇంత దరిద్రపుగొట్టు రాజకీయాన్ని ఎప్పుడూ చూడలేదని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. వెంకటేశం కుటుంబ పరిస్థితిని చూసి తీవ్ర భావోద్వేగానికి గురైన కేటీఆర్.. ఆయన చిన్నారి కుమార్తె తన తండ్రి కోసం ఎదురు చూస్తూ, మూడు రోజులుగా తినలేదని చెప్పడం తనను తీవ్రంగా కలచివేసిందన్నారు. “ఆ పాప తన నాన్న రాలేదని బాధపడుతూ మూడు రోజులుగా తినలేదని చెబుతుంటే.. మనసున్న ఏ మనిషికైనా కళ్లల్లో నీళ్లు తిరగక మానవు. గుండె ద్రవించక మానదు” అని కేటీఆర్ అన్నారు. వెంకటేశం మృతి ఘటనలో కొంతమంది కాంగ్రెస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసినప్పటికీ, వారు కేవలం పాత్రధారులు మాత్రమేనని, అసలు సూత్రధారులు ఎవరన్నది దర్యాప్తులో తేల్చాల్సిన అవసరం ఉందని కేటీఆర్ అన్నారు. ఈ ఘటన వెనుక ఎవరున్నా, వారు ఎంతటి వారైనా చట్టం ముందు నిలబెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఘటనకు సంబంధించి ఐదుగురిని అరెస్టు చేసినట్లు చెబుతున్నప్పటికీ, వారిలో ఇద్దరిని మాత్రమే రిమాండ్‌కు పంపించి, మిగతా ముగ్గురికి స్టేషన్ బెయిల్ ఇవ్వడంపై కూడా కేటీఆర్ ప్రశ్నలు లేవనెత్తారు. ఈ కేసులో పోలీసుల దర్యాప్తు, తదుపరి చర్యలు పారదర్శకంగా ఉండాలని, ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారులపై ఏమైనా ఒత్తిళ్లు ఉంటే వాటి మూలాలను కూడా వెలికితీయాల్సిన అవసరం ఉందన్నారు. వెంకటేశం కుటుంబం నివసిస్తున్న ఇల్లు ఇబ్బందికర పరిస్థితుల్లో ఉందని కేటీఆర్ తెలిపారు. కొత్త ఇల్లు మంజూరు చేయాలని కుటుంబ సభ్యులు కాంగ్రెస్ నాయకులను ఆశ్రయించినప్పటికీ, నెలల తరబడి తిప్పించుకున్నారని కుటుంబ సభ్యులు తన దృష్టికి తీసుకొచ్చారని చెప్పారు. ఈ విషయంపై ఇప్పటికే జిల్లా కలెక్టర్‌తో మాట్లాడినట్లు కేటీఆర్ వెల్లడించారు. కుటుంబానికి ఇల్లు మంజూరు చేయండి. ఒకవేళ ప్రభుత్వం ఇవ్వలేని పరిస్థితి ఉంటే బీఆర్ఎస్ పార్టీ తరపున మేమే ఇల్లు నిర్మించి ఇస్తాం. మీరు మా ప్రయత్నానికి అడ్డుగా ఉండొద్దని కలెక్టర్‌కు చెప్పాను” అని కేటీఆర్ తెలిపారు. తాను కేవలం సిరిసిల్ల ఎమ్మెల్యేగా మాత్రమే కాకుండా, ఆ కుటుంబానికి మాట ఇచ్చిన సోదరుడిగా బాధ్యత తీసుకుంటున్నానని కేటీఆర్ అన్నారు. వెంకటేశం కుటుంబానికి న్యాయం జరిగే వరకు వారి వెంటే ఉంటామని స్పష్టం చేశారు. వెంకటేశం కుమార్తె ప్రస్తుతం 11 ఏళ్ల వయసులో, ఐదో తరగతి చదువుతున్నట్లు కేటీఆర్ తెలిపారు. ఆ బాలిక పేరుపై రూ.3 లక్షలు డిపాజిట్ చేసినట్లు వెల్లడించారు. ఆమె మేజర్ అయిన తర్వాత ఆ మొత్తం అందుబాటులోకి వచ్చేలా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. అంతేకాకుండా, బాలిక చదువుకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రస్తుతం ఆమె చదువుతున్న పాఠశాల కరస్పాండెంట్‌తో తాను స్వయంగా మాట్లాడినట్లు చెప్పారు. పదో తరగతి వరకు బాలిక చదువుకు సంబంధించిన ఫీజులు తదితర ఖర్చుల విషయంలో తాను వ్యక్తిగతంగా బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఆమె పదో తరగతి తర్వాత ఏం చదువు కోవాలనుకున్నా, ఆమె చదువు కొనసాగించే బాధ్యత కూడా నేను తీసుకుంటాను. ఆ తల్లికి ఈ విషయంలో మాట ఇచ్చానని కేటీఆర్ తెలిపారు. కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం కూడా బిఆర్ఎస్ పార్టీ తరపున అందించినట్లు చెప్పారు. ఈ ఘటనను రాజకీయ కోణంలో చూడకుండా, ఒక కుటుంబానికి జరిగిన అన్యాయంగా పరిగణించి దర్యాప్తు చేయాలని కేటీఆర్ పోలీసు అధికారులను కోరారు. “దయచేసి ఇందులో రాజకీయాలు అవసరం లేదు. దీని వెనుక ఎంత పెద్దవాళ్లు ఉన్నా వారిని బయటకు తీసుకురండి. బాధిత కుటుంబానికి న్యాయం చేయండి” అని ఆయన పోలీసులను కోరారు. వెంకటేశం మృతిని ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం జరిగిందన్న ఆరోపణలను కూడా కేటీఆర్ ప్రస్తావిస్తూ, ఈ అంశంపై సమగ్ర దర్యాప్తు జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని కోరారు. ఈ విషయంలో స్థానిక కాంగ్రెస్ నాయకత్వంపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. అయితే, ఈ ఆరోపణలపై పూర్తి స్థాయి దర్యాప్తు ద్వారా వాస్తవాలు వెలుగులోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కుటుంబానికి న్యాయం జరిగే వరకు మేము వదిలిపెట్టం. ఆ పాప పెరిగి పెద్దయ్యే వరకు కూడా నేను స్వయంగా అండగా ఉంటాను. ఈ నేరం వెనుక ఎవరు ఉన్నారు? కుట్ర చేసింది ఎవరు? నేరానికి పాల్పడింది ఎవరు? అనే విషయాలను పూర్తిగా బయటకు తీసుకురావాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. వెంకటేశం కుటుంబానికి న్యాయం జరిగే వరకు మేము కుటుంబం వెంటే ఉంటాం. ఆ కుటుంబాన్ని ఒంటరిగా వదిలిపెట్టం. పోలీసు దర్యాప్తు నిష్పక్షపాతంగా సాగాలి. ఈ ఘటన వెనుక అసలు నిజాలు, బాధ్యులు, సూత్రధారులు ఎవరైనా వారిని బయటకు తీసుకురావాలని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల మున్సిపల్ చైర్మన్ జిందం కళ -చక్రపాణి, కౌన్సిలర్ లు, బిఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అడ్డగూడూరులో హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**జాతీయ జెండాలతో**

**నినాదాలు చేస్తూ ర్యాలీ**



**వాస్తవం : అడ్డగూడూరు**

స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరిస్తూ, దేశభక్తి భావనను చాటిచెప్పేలా అడ్డగూడూరు మండల కేంద్రంలో బుధవారం సాయంత్రం హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు భారత స్వాతంత్ర దినోత్సవం, వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు ననుబోతు సైదులు ఆధ్వర్యంలో అడ్డగూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు చేతుల్లో జాతీయ జెండాలు పట్టుకుని ‘భారత్ మాతాకీ జై’, ‘వందేమాతరం’ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి నియోజకవర్గం కో కన్వీనర్ కూరాకుల వెంకటేశ్వర రావుమాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటు కోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు కూరాకుల అరుణ, మండల ప్రధాన కార్యదర్శులు కొత్తోజు నవీన్, లింగాల నర్సింహా, ఉపాధ్యక్షులు దేశబోయిన నాగరాజు, సీనియర్ నాయకులు శ్యామ్ సుందర్ రెడ్డి, నర్సిరెడ్డి, బూత్ అధ్యక్షులు మరాఠి మహేష్, యాదగిరి, పలు విభాగాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.

వాస్తవం



# ప్రభుత్వాలు మారినా మంచి పథకాలు కొనసాగించాలి

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్



**వీర్నపల్లి, ఆగస్టు 12 :** కాంగ్రెస్ వాళ్లకు కేసీఆర్ పేరంటేనే నచ్చుతలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరి సిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. వీర్న పల్లి మండల కేంద్రంలో' కేసీఆర్ కంటి వెలుగు' కార్యక్రమంలో భాగంగా కళ్ల జోళ్లలను బుధవారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ గతంలో వైస్ రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్య, ఫీజు రీయింబర్స్‌మెంటు పథకాలను బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చినా తొలగించకుండా కొనసాగించామన్నారు. బీఆర్ ఎస్ సర్కార్ అమలు చేసిన కేసీఆర్ కంటి వెలుగు, కేసీఆర్ కిట్టు పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం తొలగించిందన్నారు. వాళ్లకు కేసీఆర్ పేరంటేనే నచ్చుతలేదన్నారు. కేసీఆర్ కిట్టు స్థానంలో ఇందిరమ్మ పేరు పెట్టుకుంటే మంచిగుంటుండే.. ప్రభుత్వాలు మారినా మంచి పథకాలను కొనసాగించాలన్నారు. అధికారం శాశ్వతం కాదని, ప్రభుత్వాలు మారుతుంటాయని ప్రజలకు లబ్ధి చేకూర్చేలా పని చేయాలని పేర్కొన్నారు. ప్రజల దయ ఉంటే వచ్చే ఎన్నికల్లో బీఆర్ ఎస్ అధికారంలో వస్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వంలో లేకపోయినా ప్రజల ఇళ్లలో వెలుగులు నింపాలనే లక్ష్యంతో కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టామని, జిల్లా వ్యాప్తంగా కొనసాగిస్తామని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ పాలనలో సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టి కోట్లాది మందికి కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కళ్లజోళ్లను అందించారని అన్నారు. మన ప్రభుత్వం ఏర్పాటు చేసిన వీర్నపల్లి మండలంలోనే మొదలుపెట్టాలని నిర్ణయించి వీర్నపల్లి, గర్జనపల్లిలో సుమారు 5వేల మందికి పరీక్షలు నిర్వహించారన్నారు. 1371మందికి కళ్లజోళ్లను అందిం చామన్నారు. అందులో 250మంది పిల్లలున్నారని అన్నారు. 171 మంది కి శస్త్రచికిత్సలు సిరిసిల్లలోని ఎల్‌వీ ప్రసాద్ ఆసుపత్రిలో చేయించామన్నారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా కొనసాగిస్తామని స్పష్టం చేశారు. గ్రామానికి వైకుంఠ రథం, రోడ్డు విస్తరణలో 24 మంది ఇళ్లు కోల్పోయిన బాధితుల ఇళ్ల నిర్మాణ బిల్లులను కలెక్టర్‌తో మాట్లాడి ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. బీఆర్ ఎస్ అధికారంలో పాలన సౌలభ్యం కోసం నూతన మండలాలలు, తండాలను గ్రామపం చాయతీలు, జిల్లాలను ఏర్పాటు చేసి అధికారులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టిం దని గుర్తు చేశారు. కార్యక్రమంలో నాఫ్స్‌కాబ్ చైర్మన్ రవీందర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆగయ్య, సర్పంచ్ జ్యోత్స్న, హైదరాబాద్‌కు చెందిన సబేర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజిరెడ్డి, నాయకులు మల్లేశం, సురేశ్‌నాయక్ , శ్రీకాంత్ పాల్గొన్నారు.

# తండ్రిని హత్య చేసి మిస్సింగ్ కేసుగా చిత్రీకరణ

**పథకం ప్రకారం గొంతు పిసికి హత్య**

**నిందితుడు ఉదయ్ అరెస్ట్**

**హత్యకు ఉపయోగించిన బైక్ స్వాధీనం**

**వాస్తవం : చెన్నూరు ఆర్సీ**




తండ్రిని పథకం ప్రకారం హత్య చేసి, అనంతరం మిస్సింగ్ కేసుగా చిత్రీకరించిన కుమారుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి భీమిని ఉదయ్ 23ను అరెస్ట్ చేసినట్లు జైపూర్ సీఐ నవీన్ కుమార్ తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఉదయ్ ప్రేమ వివాహం చేసుకోవడం అతని తండ్రి లక్ష్మణ్‌కు ఇష్టం లేకపోవడంతో తరచూ కుమారుడిని, అతని భార్యను దూషిస్తూ ఇబ్బందులకు గురిచేసేవాడు. ఈ నేపథ్యంలో ఉదయ్ కిష్టంపేట నుంచి భీమారంలోని తన అమ్మమ్మ ఇంటికి వచ్చి ఉంటున్నాడు. 2025 జూలై 21న లక్ష్మణ్ భీమారంలోని అమ్మమ్మ ఇంటికి వచ్చి కోడలితో గొడవకు దిగడంతో, ముందుగా వేసుకున్న పథకం ప్రకారం ఉదయ్ తన తండ్రిని బైక్‌పై భీమారం శివారులోని గొల్లవాగు ప్రాజెక్టు ప్రాంతానికి తీసుకెళ్లాడు. అక్కడ తండ్రి లక్ష్మణ్ గొంతు పిసికి హత్య చేసిన అనంతరం మృతదేహాన్ని చెట్ల పొదల్లో పడవేసి పెట్రోల్ పోసి నిప్పంటించినట్లు విచారణలో వెల్లడైంది. అనంతరం ఏమీ తెలియనట్లు ఇంటికి వెళ్లి, తండ్రి కనిపించడం లేదంటూ కుటుంబ సభ్యులతో కలిసి వెతికినట్లు పోలీసులు తెలిపారు. ఆ తర్వాత చెన్నూర్ పోలీస్‌స్టేషన్‌లో లక్ష్మణ్ అదృశ్యమైనట్లు ఫిర్యాదు చేయించి మిస్సింగ్ కేసు నమోదు చేయించి నట్లు వెల్లడించారు. 2025 జూలై 30న గొల్లవాగు అటవీ ప్రాంతంలో మృతదేహం లభించగా, దుస్తులు, చెప్పులు తదితర ఆనవాళ్ల ఆధారంగా కుటుంబ సభ్యులు అది లక్ష్మణ్ మృత దేహంగా గుర్తించారు. ఈ కేసులో 2026 ఆగస్టు 11న భీమారం పోలీ స్స్టేషన్‌లో ఉదయ్‌ను విచారించగా హత్యకు సంబంధించిన వివరాలను వెల్లడించినట్లు సీఐ తెలిపారు. హత్యకు ఉపయోగించినట్లు నిందితుడు తెలిపిన లిలిఎరుపు రంగు హీరో గ్లామర్ బైక్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తాను తండ్రిని హత్య చేసిన ప్రదేశాన్ని చూపిస్తానని నిందితుడు వెల్లడించినట్లు సీఐ నవీన్ కుమార్ తెలిపారు. ఈ పత్రికా సమావేశంలో ఎస్ఐ రాజేందర్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష

**మూడు లక్షల రూపాయల జరిమానా విధించిన కోర్టు**

**వాస్తవం : మేడిపల్లి:** బాలికపై అత్యాచారానికి పాల్పడిన కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష పడింది. మేడ్చల్-మ ల్కాజిగిరి జిల్లా మేడిపల్లి పోలీస్ స్టేష న్‌లో నమోదైన పోక్సో కేసును విచా రించిన నేరేడ్‌మెట్‌లోని అత్యాచారం, పోక్సో కేసుల ఫాస్ట్‌ట్రాక్ ప్రత్యేక న్యాయస్థానం నిందితుడిని దోషిగా తేల్చింది. పోలీసుల వివరాల ప్రకారం.. బోడుప్పల్ బొల్లిగూడెంకు చెందిన కాలాజాన్ (45)పై 2025లో మేడిపల్లి పోలీస్‌స్టేషన్‌లో క్రైం నంబర్ 279/2025 కింద బీఎన్ఎస్ సెక్షన్ 64 (2)(ఎం), 351(2)తో పాటు పోక్సో చట్టంలోని సెక్షన్ 5(ఐ) రెడ్‌విత్ 6 కింద కేసు నమోదైంది. కేసు దర్యాప్తు పూర్తి చేసిన పోలీసులు ఆధారాలను కోర్టుకు సమర్పించారు. విచారణలో నేరం రుజువు కావడంతో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ.2 వేల జరిమానా విధిస్తూ న్యాయస్థానం బుధవారం తీర్పు వెలువరించింది. అలాగే బాధితురాలికి రూ.3 లక్షల పరిహారం అందించాలని ఆదేశించింది. ఈ కేసును అప్పటి మేడిపల్లి ఇన్‌స్పెక్టర్ ఆర్. గోవిందరెడ్డి దర్యాప్తు చేశారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి. శ్రీనివాస చారి ప్రాసిక్యూషన్ తరపున వాదనలు వినిపించారు. కేసు



దర్యాప్తు, విచారణ ప్రక్రియలో మేడిపల్లి పోలీస్ సిబ్బంది సమన్వయంతో పనిచేశారు. బాలికలపై నేరాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని మేడిపల్లి పోలీసులు తెలిపారు.

# జైపూర్, చెన్నూర్ గురుకుల పాఠశాలల ఆకస్మిక తనిఖీ



**ప్రభుత్వ పాఠశాలల్లో సకల సదుపాయాలతో నాణ్యమైన విద్య**

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**వాస్తవం : జైపూర్**

విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ జైపూర్ మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. తరగతి గదులు, మూత్రశాలలు, వసతి గదులు, వంట శాల, సామాగ్రి నిల్వ గది, పరిసరా లతో పాటు కొనసాగుతున్న మరమ్మతు పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశా లల్లో విద్యార్థులకు అవసరమైన సౌ కర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్య మని తెలిపారు. విద్యార్థులకు విద్యతో పాటు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని అధికారులకు సూచించారు. పాఠశాలలో జరుగుతున్న మరమ్మత్తు పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం చెన్నూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించారు. అక్కడ పూర్తయిన భోజనశాలను పరిశీలించి విద్యార్థుల సౌకర్యార్థం వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని, అదనపు గదుల పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మధ్యాహ్న భోజనం తయారీలో శుభ్రత నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులను మాత్రమే వినియోగిం చాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. అదేవిధంగా గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను కూడా సందర్శించి వంటశాల, మూత్రశాలలు, కొనసా గుతున్న అదనపు గదుల పనులను పరిశీలించారు. వాటిని త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. వర్షాకాలం కావడంతో పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యార్థులకు వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ తనిఖీల్లో సంబం ధిత శాఖల అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



# చీలాపూర్‌లో 10 సీసీ కెమెరాల ప్రారంభం



**వాస్తవం : బెజ్జంకి ఆగస్టు 12**

బెజ్జంకి మండలంలోని చిలాపూరు పల్లెలో బుధవారం సురక్షనేత్ర కార్యక్రమంలో భాగంగా 10 సీసీ కెమెరాలు ప్రారంభించారు. ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడంతో పాటు నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా పెంచే లక్ష్యంతో పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సురక్షా నేత్ర కార్యక్రమంలో భాగంగా చీలాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన 10 సీసీ కెమెరాలను అదనపు డీసీపీ కుషల్కర్, సిద్దిపేట రూరల్ సీఐ విద్యాసాగర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు డీసీపీ కుషల్కర్ మాట్లాడుతూ గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా ప్రజలకు మరింత భద్రత కల్పించడంతో పాటు, నేరాలు జరిగిన సందర్భంలో నిందితులను గుర్తించేందుకు, నేరాల దర్యాప్తులో సీసీ కెమెరా ఫుటేజ్ కీలక ఆధారంగా ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రామ ప్రజలు తమ ఇళ్లు, వ్యాపార సంస్థలు, ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీఐ విద్యాసాగర్ మాట్లాడుతూ సీసీ కెమెరాలు 24 గంటల పాటు నిరంతరం నిఘా ఉంచే మూడో కన్నుగా పనిచేస్తాయని, వీటి ద్వారా గ్రామంలోని ముఖ్యమైన ప్రాంతాల్లో భద్రతను మరింత పెంచవచ్చని తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరిస్తూ అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా బెజ్జంకి ఎస్ఐ తిరుపతి మాట్లాడుతూ చీలాపూర్ గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరిం చిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతోనే నేర రహిత, సురక్షిత గ్రామాలను నిర్మించగలమని, గ్రామంలోని ము ఖ్యమైన ప్రదేశాల్లో మరిన్ని సీసీ కెమెరాల ఏర్పాటు కోసం ప్రజలు ముందుకు రావాలని కోరారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో గ్రామంలో నేరాల నివారణ, నేరస్తుల కదలికలపై నిఘా, రోడ్డు భద్రత, ప్రజల రక్షణ మరింత సమర్థవంతంగా నిర్వహిం చేందుకు అవకాశం ఏర్పడిందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్ర మంలో పోలీసు సిబ్బంది, పెద్దలు పాల్గొన్నారు.

Publisher, Editor and Owned by Manasani Krishna Reddy, H No 4-81/1, Ramagundam, Elkalpalli, Karimnagar, Telangana - 505208.
Editor : MANASANI KRISHNA REDDY

# స్వేచ్ఛ లేని మీడియా.. బలహీన ప్రజాస్వామ్యం



డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్
9849328496

**ప్రజాస్వామ్యానికి** ఎన్నికలు ఎంత ముఖ్యమో, ప్రజలకు వాస్తవ సమాచారాన్ని అందించే స్వతంత్ర మీడియా కూడా అంతే ముఖ్యం. ఓటరు తన నిర్ణయాన్ని తీసుకోవాలంటే ప్రభుత్వ విధానాలు, ప్రజా సమస్యలు, అవినీతి, అధికార దుర్వినియోగం, ఆర్థిక అసమానతలు, సామాజిక పరిణామాలపై నమ్మదగిన సమాచారం అవసరం. అందువల్ల పత్రికా స్వేచ్ఛ అనేది కేవలం జర్నలిస్టుల వృత్తిపరమైన హక్కు మాత్రమే కాదు. అది ప్రజల సమాచార హక్కుకు, ప్రజాస్వామ్య జవాబుదారీతనానికి సంబంధించిన ప్రాథమిక హక్కు. మీడియా స్వేచ్ఛ బలహీనపడిన చోట "ప్రజాస్వామ్యం" కేవలం రూపంలో కొనసాగినా, దాని అంతర్గత జీవశక్తి క్రమంగా క్షీణిస్తుంది.

ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం మీడియా స్వేచ్ఛ అనేక వైపుల నుంచి ఒత్తిడికి గురవుతోంది. యుద్ధాలు, ప్రభుత్వ నియంత్రణ, రాజకీయ ధ్రువీకరణ, కార్పొరేట్ యాజమాన్యం, డిజిటల్ వేదికల ఆధిపత్యం, తప్పుడు సమాచారం, పాత్రికేయులపై ఆన్‌లైన్ దాడులు, ఆర్థిక సంక్షోభం... ఇవన్నీ కలిసి స్వతంత్ర జర్నలిజానికి నిలువ నీడ లేకుండా చేస్తున్నాయి. యునెస్కో 2026లో వెల్లడించిన గణాంకాల ప్రకారం 2012 నుంచి ప్రపంచవ్యాప్తంగా భావ ప్రకటనా స్వేచ్ఛ సూచికలో సుమారు 10 శాతం క్షీణత నమోదైంది. మీడియా వృత్తిలో ఉన్నవారిలో స్వీయ నియంత్రణ 63 శాతానికి చేరడం, ప్రభుత్వాలు మరియు శక్తివంతమైన వర్గాల మీడియా నియంత్రణ 48 శాతం పెరగడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తున్నాయి. 2022 నుంచి 2025 సెప్టెంబర్ వరకు 310 మంది జర్నలిస్టులు హతమయ్యారు. వారిలో 162 మంది సాయుధ ఘర్షణలను కవర్ చేస్తూ ప్రాణాలు కోల్పోయారు.

ఈ సంక్షోభం యుద్ధ ప్రాంతాలకే పరిమితం కాలేదు. ప్రభుత్వాలు తమకు అనుకూలమైన సమాచార వ్యవస్థను నిర్మించుకోవడం ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తున్న ధోరణి. మీడియాను ప్రత్యక్షంగా నిషేధించడం ఒక పద్ధతి అయితే, ఆర్థికంగా బలహీనపరచడం, ప్రకటనలను నియంత్రించడం, అనుమతులు లేదా గుర్తింపులను ఆయుధాలుగా ఉపయోగించడం, కేసులు పెట్టడం, జర్నలిస్టులపై వ్యక్తిగత దాడులు చేయడం, ప్రభుత్వ అనుకూల సంస్థలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం మరింత సూక్ష్మమైన పద్ధతులు. ఇవన్నీ కలిపి 'మీడియా మేనేజ్మెంట్' అనే కొత్త రాజకీయ సంస్కృతికి దారితీస్తున్నాయి. ఇందులో మీడియాను పూర్తిగా మూసివేయరు. కానీ తమ అధికారాన్ని ప్రశ్నించకుండా ఉండే పరిస్థితిని సృష్టిస్తారు.

అమెరికా వంటి పత్రికా స్వేచ్ఛకు చారిత్రకంగా ప్రాధాన్యత ఇచ్చిన దేశంలో కూడా ఇటీవలి పరిణామాలు ఈ ప్రమాదం విశ్వవ్యాప్తమని సూచిస్తున్నాయి. ట్రంప్ రెండో పాలనలో పెంటగాన్ నుంచి వార్తలు సేకరించే పాత్రికేయులపై విధించిన పరిమితులు తీవ్ర వివాదానికి దారితీశాయి. 2025లో ప్రవేశపెట్టిన ఒక విధానం కింద అనుమతి లేని సమాచారాన్ని సేకరించే జర్నలిస్టులను భద్రతా ముప్పుగా పరిగణించే అవకాశం ఉండటంతో అనేక ప్రధాన మీడియా సంస్థలు దాన్ని తిరస్కరించాయి. 2026 మార్చిలో ఫెడరల్ కోర్టు ఆ విధానాన్ని రాజ్యాంగపరమైన కారణాలతో అడ్డుకున్నప్పటికీ, పెంటగాన్ కొత్త పరిమితులను అమలు చేసింది.

ఇదే సమయంలో విదేశీ జర్నలిస్టుల సామాజిక మాధ్యమ కార్యకలాపాల పరిశీలనకు సంబంధించిన అమెరికా విధానాలు కూడా విమర్శలకు గురయ్యాయి. 2026 ఆగస్టులో విదేశీ జర్నలిస్టుల అమెరికా వీసా దరఖాస్తుల్లో వారి సామాజిక మాధ్యమ ఖాతాలను పరిశీలించే విధానం విస్తరించనున్నట్లు వార్తలు వెలువడ్డాయి. ఈ పరిణామాలు ఒక ముఖ్యమైన విషయాన్ని గుర్తుచేస్తున్నాయి. ప్రజాస్వామ్య దేశాల్లో కూడా 'జాతీయ భద్రత', 'తప్పుడు సమాచారం', 'ప్రభుత్వ ప్రతిష్ఠ' వంటి కారణాలు కొన్నిసార్లు సమాచార నియంత్రణకు సాధనాలుగా మారే ప్రమాదం ఉంది.

భారతదేశ పరిస్థితి కూడా ఆందోళన కలిగిస్తోంది. రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్ 2026 ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచికలో భారత్ 180 దేశాల్లో 140వ స్థానంలో ఉంది. అదే సూచికలో నార్వే, స్వీడన్, డెన్మార్క్ వంటి దేశాలు అగ్రస్థానాల్లో ఉండగా, భారత్ స్థానం ప్రజాస్వామ్య పరిమాణానికి సంబంధించి తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతోంది. ఇది కేవలం ఒక ర్యాంకు మాత్రమేనని కొట్టి పారేయడం సరైంది కాదు. ఆ సూచికలో రాజకీయ, ఆర్థిక, చట్టపరమైన, సామాజిక భద్రత, మీడియా స్వాతంత్ర్యం వంటి అనేక అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు.

భారతదేశంలో సమస్యను కేవలం ప్రభుత్వ ప్రత్యక్ష సెన్సార్‌షిప్‌తో అర్థం చేసుకోవడం సరిపోదు. మీడియా యాజమాన్య కేంద్రీకరణ, పెద్ద సంస్థల ఆర్థిక ప్రభావం, ప్రభుత్వ ప్రకటనలపై ఆధారపడటం, దర్యాప్తు సంస్థలు లేదా పోలీసులు ఉపయోగించే చట్టపరమైన చర్యలు, పరువు నష్టం కేసులు, ఇంటర్నెట్ మరియు డిజిటల్ కంటెంట్ పై నియంత్రణ, జర్నలిస్టులపై ఆన్‌లైన్ బెదిరింపులు...ఇవన్నీ కలిసి ఒక సంక్లిష్టమైన ఒత్తిడి వ్యవస్థను రూపొందిస్తున్నాయి. రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్ ప్రస్తుతం భారత్‌లో ఇద్దరు జర్నలిస్టులు నిర్బంధంలో ఉన్నారని నమోదు చేస్తోంది. పర్యావరణం, భూసేకరణ, అవినీతి వంటి అంశాలపై పరిశోధనాత్మక జర్నలిజం చేసే వారిపై ఒత్తిళ్ల ఉదాహరణలను కూడా ఆ సంస్థ నమోదు చేసింది.

ఇక్కడ మరో ప్రమాదకరమైన పరిణామం 'గోదీ మీడియా' వంటి రాజకీయ పదజాలం కంటే లోతైనది. ప్రభుత్వం అనుకూలంగా వ్యవహరించే మీడియా ఉండటం ఒక్కటే సమస్య కాదు; ప్రతిపక్షాన్ని లేదా ప్రభుత్వ విమర్శకులను స్వయంచాలకంగా శత్రువులుగా చూపించే సమాచార వాతావరణం ఏర్పడటం అసలు సమస్య. వార్త, అభిప్రాయం, ప్రచారం మధ్య సరిహద్దులు చెరిగిపోతే పౌరుడు ఏది వాస్తవం, ఏది రాజకీయ ప్రచారం అనే విషయాన్ని నిర్ణయించుకోవడం కష్టమవుతుంది. టెలివిజన్ చర్చల్లో సంచలనం వార్తను మించిపోతుంది. సామాజిక మాధ్యమాల్లో వేగం, వైరల్ కావడం, భావోద్వేగాలను రెచ్చగొట్టడం వాస్తవ నిర్ధారణను వెనక్కి నెడుతున్నాయి.

అయితే మీడియా స్వేచ్ఛ అంటే జర్నలిస్టులకు బాధ్యతలేమీ లేవని కాదు. అసత్య ప్రచారం, వ్యక్తిగత దూషణ, మత విద్వేషం, మహిళలు లేదా అణగారిన వర్గాలను కించపరిచే భాష, నిర్ధారణ లేని ఆరోపణలు ప్రజాస్వామ్య జర్నలిజం కావు. స్వేచ్ఛతో పాటు వృత్తిపరమైన నైతికత, వాస్తవ నిర్ధారణ, మూలాల రక్షణ, సమతుల్యత, ప్రజా ప్రయోజనం పట్ల నిబద్ధత అవసరం. అయితే జర్నలిజంలో తప్పు జరిగితే దానికి




చట్టబద్ధమైన, పారదర్శకమైన పరిష్కార మార్గాలు ఉండాలి. విమర్శను అణచివేయడానికి అత్యంత కఠినమైన చట్టాలను ఉపయోగించడం ప్రజాస్వామ్యానికి మరింత ప్రమాదకరం.

డిజిటల్ యుగం ఈ సమస్యను మరింత సంక్లిష్టం చేసింది. కృత్రిమ మేధస్సు ద్వారా నకిలీ వీడియోలు, మార్ఫింగ్, డీప్‌ఫేక్‌లు, స్వయంచాలకంగా తయారయ్యే తప్పుడు కథనాలు పెరుగుతున్నాయి. ఒకవైపు వీటిని అడ్డుకోవాల్సిన అవసరం ఉంది; మరోవైపు 'తప్పుడు సమాచారం నిరోధం' పేరుతో నిజమైన విమర్శను కూడా అణచివేయకుండా జాగ్రత్తపడాలి. యునెస్కో కూడా కృత్రిమ మేధస్సు ఆధారిత తప్పుడు సమాచారం, ఆర్థిక ఒత్తిళ్లు, సంఘర్షణలు ప్రపంచ మీడియా స్వేచ్ఛను దెబ్బతీస్తున్న ప్రధాన అంశాలని గుర్తించింది.

అందుకే పరిష్కారం ప్రభుత్వ వ్యతిరేక మీడియా నిర్మాణం కాదు; ప్రభుత్వాన్ని కూడా, ప్రతిపక్షాన్ని కూడా, కార్పొరేట్లను కూడా, స్వయంగా మీడియాను కూడా ప్రశ్నించగల స్వతంత్ర మీడియా వ్యవస్థ నిర్మాణం. మీడియా యాజమాన్యంలో పారదర్శకత, ప్రభుత్వ ప్రకటనల పంపిణీలో స్పష్టమైన ప్రమాణాలు, జర్నలిస్టుల భద్రత, మూలాల రక్షణ, ప్రజా ప్రసార సంస్థల స్వయం ప్రతిపత్తి, డిజిటల్ వేదికలలో పారదర్శకత, సమాచార హక్కు రక్షణ, మీడియా సంస్థలకు న్యాయపరమైన రక్షణ వంటి సంస్కరణలు అవసరం. చివరికి ప్రశ్న 'మీడియా ఎవరి వైపు ఉంది?' అన్నది కాదు. మీడియా నిజం, ప్రజా ప్రయోజనం, రాజ్యాంగ విలువల వైపు ఉందా? అన్నదే అసలు ప్రశ్న. అధికారానికి దగ్గరగా ఉండటం జర్నలిజం కాదు; అధికారాన్ని ప్రశ్నించే ధైర్యం ఉన్నప్పుడే అది ప్రజా జర్నలిజంగా నిలుస్తుంది. మీడియా గొంతు మూయించబడినప్పుడు నష్టపోయేది ఒక్క జర్నలిస్టు మాత్రమే కాదు. ప్రజల తెలుసుకునే హక్కు, ప్రభుత్వ జవాబుదారీతనం, చివరికి ప్రజాస్వామ్యమే. అందువల్ల పత్రికా స్వేచ్ఛను కాపాడటం మీడియా సంస్థల బాధ్యత మాత్రమే కాదు; ప్రతి ప్రజాస్వామ్య పౌరుడి హక్కును కాపాడే సామాజిక బాధ్యత కూడా.

# నీళ్ల లెక్కలు తేల్చండి

**2019లో కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణంపూర్తయింది. 2023 అక్టోబరులో మేడిగడ్డ కుంగింది, అన్నారం, సుందిళ్లలో సీపేజీలు బయటపడ్డాయి. 2019 నుంచి 2023 దాకా కాళేశ్వరం బ్యారేజీల నుంచి ఎన్ని నీళ్లను ఎత్తిపోశారు? మళ్లీ కిందికి వదిలేసిన నీళ్లెన్ని? ఎన్ని టీఎంసీలను వినియోగించారు? ఎత్తిన నీటి కోసం ఎంత విద్యుత్ ఖర్చయిందనే సమగ్రమైన లెక్కలు తీసి ప్రజల ముందుంచాలి" అని అధికారులను ఆదేశించారు. దీనిపై స్పందించిన అధికారులు.. ఐదేళ్లలో 161.36 టీఎంసీలను ఎత్తిపోశారని, కానీ వరద రావడంతో ఎత్తిపోసిన నీటిలో 60 టీఎంసీలకుపైగా మళ్లీ నదిలోకే వదిలేశారని వివరించారు. అయితే ఈ వివరాలపై సమగ్రమైన లెక్కలు తీయాలని అధికారులను సీఎం రేవంత్ ఆదేశించారు. మేడిగడ్డ నుంచి ఎత్తిపోయకుండా నీళ్లన్నీ వదిలేస్తున్నారని విపక్షం తప్పుడు ప్రచారం చేస్తోందని.. కాళేశ్వరం లేకుండానే ఎల్లంపల్లికి 43 టీఎంసీల వరద వచ్చిందని గుర్తుచేశారు. అందులో మిడ్‌మానేరుకు 17 టీఎంసీలను ఎత్తిపోశామని.. మరో 20 టీఎంసీలకుపైగా నదిలోకి వదిలేయాల్సి వచ్చిందని వివరించారు. ఈ వాస్తవాలను ప్రజలకు వివరించాలని ఆదేశించారు.**

**ఎక్కడ చూసినా కాళేశ్వరం నీళ్లేనంటూ ఇన్నాళ్లూ విపక్షాల అవాస్తవ ప్రచారం**

**అసలు ఎత్తిన నీళ్లెన్ని, వదిలిన నీళ్లెన్ని..?**

**ఖర్చయిన కరెంటు ఎంత? లెక్కలు తీయండి**

**విపక్షం ప్రచారాలను వాస్తవాలతో తిప్పికొట్టండి**

**కాళేశ్వరం లేకుండానే ఎల్లంపల్లి నిండుతోంది**

**కాళేశ్వరంతో వరి రికార్డు ఉత్పత్తికి సంబంధం లేదు**

**దేవాదుల నుంచి ఎన్నడూ లేనంతగా తొమ్మిది పంపులతో నీటిని ఎత్తిపోస్తున్నాం**

**గోదావరి నీళ్లు గరిష్ఠంగా వినియోగించండి**

**ఎల్లంపల్లి, దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల నుంచి వీలైనంత నీటిని ఎత్తిపోయాలి**

**గోదావరి జలాలను గరిష్ఠ స్థాయిలో వినియోగించుకునేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఎల్లంపల్లితోపాటు దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల నుంచి సాధ్యమైనంత మేర నీటిని ఎత్తిపోయాలని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టు లేకున్నా ఎల్లంపల్లి ప్రాజెక్టు నిండుతోందని చెప్పారు. ఇన్నాళ్లూ ఎక్కడ నీళ్లు కనిపించినా కాళేశ్వరం నీళ్లేనని విపక్ష నేతలు ప్రచారం చేసుకున్నారని.. దీనిపై అసలు వాస్తవాలను ప్రజల ముందు పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఆ బ్యారేజీల నుంచి ఎత్తిపోసిన నీళ్లెన్ని, కిందకు వదిలేసిన నీళ్లెన్ని, వాడుకున్న నీళ్లెన్ని అనే వివరాలపై సమగ్రమైన లెక్కలు తీయాలని చెప్పారు. బుధవారం మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి సీఎం రేవంత్ ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు.**



**హైదరాబాద్, ఆగస్టు 12 :**

గోదావరి జలాలను గరిష్ఠ స్థాయిలో వినియోగించుకునేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఎల్లంపల్లితోపాటు దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల నుంచి సాధ్యమైనంత మేర నీటిని ఎత్తిపోయాలని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టు లేకున్నా ఎల్లంపల్లి ప్రాజెక్టు నిండుతోందని చెప్పారు. ఇన్నాళ్లూ ఎక్కడ నీళ్లు కనిపించినా కాళేశ్వరం నీళ్లేనని విపక్ష నేతలు ప్రచారం చేసుకున్నారని.. దీనిపై అసలు వాస్తవాలను ప్రజల ముందు పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఆ బ్యారేజీల నుంచి ఎత్తిపోసిన నీళ్లెన్ని, కిందకు వదిలేసిన నీళ్లెన్ని, వాడుకున్న నీళ్లెన్ని అనే వివరాలపై సమగ్రమైన లెక్కలు తీయాలని చెప్పారు. బుధవారం మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం (ఎంసీఆర్‌హెచ్చార్డీ)లో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి సీఎం రేవంత్ ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. "2019 నుంచి 2023 మధ్య రాష్ట్రంలో ఎక్కడ నీళ్లు కనిపించినా కాళేశ్వరం నీళ్లేనని ప్రచారం చేసుకున్నారు. 2019లో కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణం పూర్తయింది. 2023 అక్టోబరులో మేడిగడ్డ కుంగింది, అన్నారం, సుందిళ్లలో సీపేజీలు బయటపడ్డాయి. 2019 నుంచి 2023 దాకా కాళేశ్వరం బ్యారేజీల నుంచి ఎన్ని నీళ్లను ఎత్తిపోశారు? మళ్లీ కిందికి వదిలేసిన నీళ్లెన్ని? ఎన్ని టీఎంసీలను వినియోగించారు? ఎత్తిన నీటి కోసం ఎంత విద్యుత్ ఖర్చయిందనే సమగ్రమైన లెక్కలు తీసి ప్రజల ముందుంచాలి" అని అధికారులను ఆదేశించారు. దీనిపై స్పందించిన అధికారులు.. ఐదేళ్లలో 161.36 టీఎంసీలను ఎత్తిపోశారని, కానీ వరద రావడంతో ఎత్తిపోసిన నీటిలో 60 టీఎంసీలకుపైగా మళ్లీ నదిలోకే వదిలేశారని వివరించారు. అయితే ఈ వివరాలపై సమగ్రమైన లెక్కలు తీయాలని అధికారులను సీఎం రేవంత్ ఆదేశించారు. మేడిగడ్డ నుంచి ఎత్తిపోయకుండా నీళ్లన్నీ వదిలేస్తున్నారని విపక్షం తప్పుడు ప్రచారం చేస్తోందని.. కాళేశ్వరం లేకుండానే ఎల్లంపల్లికి 43 టీఎంసీల వరద వచ్చిందని గుర్తుచేశారు. అందులో మిడ్‌మానేరుకు 17 టీఎంసీలను ఎత్తిపోశామని.. మరో 20 టీఎంసీలకుపైగా నదిలోకి వదిలేయాల్సి వచ్చిందని వివరించారు. ఈ వాస్తవాలను ప్రజలకు వివరించాలని ఆదేశించారు. గోదావరి జలాలను గరిష్ఠ స్థాయిలో వినియోగించుకునేందుకు చర్యలు చేపట్టాలన్నారు. దేవాదుల నుంచి గతంలో ఎన్నడూ లేని విధంగా తొమ్మిది పంపులతో ఎత్తి పోతలు చేపట్టామని చెప్పారు. దేవాదుల, సీతారామ ప్రాజెక్టులకు సంబంధించి ఇంకా ఉన్న చిన్న చిన్న సమస్యల పరిష్కారంపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని.. తక్షణ ప్రభావం పడే గ్రామాలకు వెంటనే పరిహారం చెల్లించాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణలో వరి ఉత్పత్తి రికార్డు స్థాయికి చేరడానికి కాళేశ్వరం ప్రాజెక్టు కారణం కాదని.. గత పదేళ్లలో మంచి వర్షాలు, సాగునీటి లభ్యత పెరగటం, రైతు రుణమాఫీ, రైతుభరోసా, 24 గంటల ఉచిత విద్యుత్, రైతు కేంద్రిత విధానాలతోనే ధాన్యం ఉత్పత్తి పెరిగిందని సీఎం రేవంత్ స్పష్టం చేశారు.